# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 263, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -21 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## 'డిప్యూటీ సీఎం' పదవి రచ్చ - హైకమాండ్ బ్రేక్, ఆ తరువాతే..!!

### టీడీపీ - జనసేన మద్దతు దారుల మధ్య వార్ కొనసాగుతోంది

- పవన్ కళ్యాణ్ తో పాటుగా లోకేష్ కు డిప్యూటీ సీఎం హోదా కల్పించాలని టీడీపీ నేతలు డిమాండ్
- దీంతో, ఇప్పుడు టీడీపీ హైకమాండ్ ఈ వ్యవహారం పైన నేతలకు వార్నింగ్
- పవన్ చేస్తున్న వ్యాఖ్యలతో ప్రభుత్వం ఆత్మరక్షణలో పడుతోందనే అభిప్రాయం టీడీపీ నేతల్లో మొద లైంది
- దీని పైన లోకేష్ స్పందించిన తీరు సైతం చర్చగా మారింది.
- ఇక, తాజాగా చంద్రబాబు సమక్షంలోనే టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేసారు



అమరావతి : ఏపీలో కూటమి లో డిప్యూటీ సీఎం పదవి రచ్చ పై టీడీపీ హైకమాండ్ సీరియస్ అయింది. రెండు రోజులుగా సాగుతున్న ఈ వివాదానికి బ్రేకు వేసింది. పవన్ కల్యాణ్ తో పాటుగా లోకేష్ కు మిగతా..2లో

## జగన్ మీకు దత్తపుత్రుడు... 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్ : అమిత్ షాపై షర్మిల ఫైర్



- వైసీపీ ఐదేళ్ల పాలన ఒక విపత్తు అన్న అమిత్ షా
- రాష్ట్రంలో విధ్వంసం జరుగుతుంటే ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? అన్న షర్మిల
- దమ్ముంటే వైసీపీ పాలనపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించాలని సవాల్

## దావోస్ లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు..



- వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రులు
- మంత్రులతో కలిసి స్విట్జర్లాండ్ పర్యటన
- జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్ లో కలిసిన రెండు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు

## కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తుంది..

- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్‌ను కేటీఆర్ ఆవిష్కరించి ప్రసంగించారు
- ఐదేండ్లు సీఎం పదవి చేసినా వారి సమస్యలను తెలుసుకోని సీఎంలు ఉన్నారు
- కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తది
- రాష్ట్ర అభివృద్ధి కోసం చెమట చిందిస్తున్న కార్మికుల గురించి ఏ ముఖ్యమంత్రి కూడా పట్టించుకోలేదు
- ఆనాడు కేంద్రంలో యూపీఏలో 2004లో చేరినప్పుడు కేసీఆర్‌కు ఓడరేవుల ఫోర్ట్ పోలియో ఇచ్చారు



హైదరాబాద్ : కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కార్మికుల కోసం ఎంతో చేశాడని ఇవాళ మీరు చెబుతుంటే.. ఇన్ని జేసిండా అని ఆశ్చర్యమేస్తుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం మిగతా..2లో

## మన్మోహన్ సింగ్‌ను బొమ్మగా ఉంచి... సోనియా గాంధీనే పాలన సాగించారు: రఘునందన్ రావు



- నెహ్రూ మొదలుకుని ఆ కుటుంబమంతా రాజ్యాంగాన్ని అవమానించిందని విమర్శ
- స్వాతంత్రం రాకముందే నెహ్రూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగారన్న బీజేపీ ఎంపీ
- కాంగ్రెస్ కపట నాటకాలను ప్రజలకు వివరించాలని నిర్ణయించామని వెల్లడి

## ప్రపంచ రికార్డు సృష్టించిన ఇండియన్ ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్



న్యూఢిల్లీ : ఈ నెల 26న జరిగే 76వ గణతంత్ర దినోత్సవాలకు దేశ రాజధాని నగరంలోని కర్తవ్యపథ్ ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు విదేశీ ప్రముఖులతోపాటు పారాలింపిక్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, ఉత్తమ పని తీరు కనబరచిన గ్రామాల సర్పంచ్‌లు, చేనేత కళాకారులు, అటవీ, వన్య ప్రాణి సంరక్షకులు ఇలా దాదాపు 10,000 మంది ప్రత్యేక అతిథులను కేంద్రం ఆహ్వానించింది. ఇక గణతంత్ర వేడుకల్లో భాగంగా భారత ఆర్మీ ఇప్పటికే పలు విన్యాసాలు చేస్తోంది.

## పవన్ కల్యాణ్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి: హరిరామ జోగయ్య



- గత టీడీపీ ప్రభుత్వం కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించిందన్న జోగయ్య
- వైసీపీ ప్రభుత్వం కాపుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని విమర్శ
- చంద్రబాబు కాపులకు కల్పించిన 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్

## అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం .. భారత్ ప్రతినిధిగా జయశంకర్



- వాషింగ్టన్‌లో డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం
- కేపిటల్ హిల్‌లోని రోటుండా ఇండోర్‌లో ప్రమాణ స్వీకార వేదిక
- భారత్ ప్రతినిధిగా హాజరువుతున్న జైశంకర్

## ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార కేసులో దోషికి జీవితఖైదు... సీఎం మమతా బెనర్జీ అసంతృప్తి!



- ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార కేసులో దోషి సంజయ్ రాయ్‌కి జీవితఖైదు
- తామంతా దోషికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశామన్న సీఎం మమత
- ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి బలవంతంగా సీబీఐకి బదిలీ చేశారని వ్యాఖ్య
- ఒకవేళ పోలీసుల చేతుల్లోనే ఉంటే వారు దోషికి ఉరిశిక్ష పడేలా ప్రయత్నించే వారన్న సీఎం

## మారుతున్న లెక్కలు - కలిసొచ్చేదెవరికి..!!

- మహిళా ఓటింగ్ ఈ సారి కీలకంగా మారబోతోంది
- ఓటర్లను ఆకట్టుకునేందుకు భారీగా ఎన్నికల హామీలు గుప్పించాయి
- ఢిల్లీలో మూడు ప్రధాన పార్టీలు హోరా హోరీగా తల పడుతున్నాయి
- ఈస్థానం నుంచి అత్యధికంగా 29 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు చేశారు
- కానీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలకు భిన్నంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల తీర్పు ఉంటుందని విశ్లేషణలు



ఢిల్లీ : ఢిల్లీలో ఎన్నికల సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. త్రిముఖ పోటీలో మూడు ప్రధాన పార్టీలు గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు భారీగా ఎన్నికల హామీలు గుప్పించాయి. నామినేషన్ల గడువు ముగుస్తున్న వేళ మిగతా..2లో

## కౌన్ బనేగా తెలంగాణ బీజేపీ చీఫ్..? రేసులో ఆ ముగ్గురు.. ఎవరెవరంటే..



హైదరాబాద్ : తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక క్లైమాక్స్‌కి చేరుకుంది. ఈ నెలాఖరుకే రాష్ట్ర బీజేపీకి కొత్త రథసారథి వస్తారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడంతో.. మిగతా..2లో

## జగన్ బెయిల్ రద్దుపై రఘురామ పిటిషన్ పై సుప్రీంకోర్టులో కీలక పరిణామం



- కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని మార్చిన సుప్రీంకోర్టు రిజిస్ట్రీ
- జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ధర్మాసనానికి కేసుల బదిలీ
- సీబీఐ, నిందితులు కుమ్మక్కయ్యారన్న రఘురామ తరపు న్యాయవాది

## జగన్ మీకు దత్తపుత్రుడు... 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్: అమిత్ షాపై షర్మిల ఫైర్

అమరావతి : కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. అమిత్ షా వ్యాఖ్యలు చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలన ఒక విపత్తు అని అమిత్ షా అన్నారని... ఐదేళ్ల పాటు విధ్వంసం జరుగుతుంటే ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? అని ప్రశ్నించారు. "ఆ ఐదేళ్లు కేంద్రంలో ఉన్నది మీరే కదా? రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులను ఆపితే ఒక్కనాడైనా అడిగారా? రాజధాని లేని రాష్ట్రంగా 5 ఏళ్లు పాలన చేస్తుంటే కేంద్రానికి కనిపించలేదా? ఇష్టారాజ్యంగా రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేస్తుంటే విధ్వంసం జరుగుతున్నట్లు అనిపించలేదా? సొంత బాబాయి హత్య కేసులో ఢిల్లీ స్థాయిలో న్యాయం కోసం పోరాటం చేస్తుంటే... కేంద్ర హెూం మంత్రిగా మౌనంగా ఎందుకున్నారు? భారీ స్థాయిలో అవినీతి జరుగుతుంటే ఒక్కటైనా బయటపెట్టారా?" అని ప్రశ్నించారు. ఐదేళ్ల పాటు జగన్ మీకు దత్తపుత్రుడు, ఆడించినట్లు ఆడే తోలుబొమ్మ, పార్లమెంట్‌లో మీ బిల్లులకు మద్దతు పలికే రబ్బర్ స్టాంప్, రాష్ట్రంలో సహజ వనరులను 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్ అని షర్మిల దుయ్యబట్టారు. మీ ఇష్టారాజ్యంగా 5 ఏళ్లు వైసీపీని వాడుకొని, రాష్ట్ర సంపదను దోచుకొని, ఇప్పుడు విధ్వంసం జరిగిందని మొసలి కన్నీరు కార్చితే నమ్మే అమాయకులు రాష్ట్ర ప్రజలు కారని అన్నారు. 2019-2024 మధ్య జరిగిన విధ్వంసంలో కర్త జగన్ అయితే... కర్మ, క్రియ బీజేపీ ప్రభుత్వమేనని షర్మిల చెప్పారు. 10 ఏళ్ల పాటు విభజన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి, ఇప్పుడు అండగా ఉంటాం, రూ. 3 లక్షల కోట్లు ఇస్తాం, పూర్వవైభవం తెస్తామనే మీ మాటలు మరో మోసానికి నిదర్శనమని అన్నారు. మీ వ్యాఖ్యలకు మీరు కట్టుబడి ఉంటే, మీకు దమ్ముంటే... గత ఐదేళ్ల వైసీపీ పాలనపై వెంటనే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## దావోస్ లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు..

అమరావతి : తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల అరుదైన కలయికకు సంబంధించిన ఫొటో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. విదేశీ పెట్టుబడుల కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందంతో సీఎం రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లారు. ఇదే సదస్సులో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్ తో కలిసి దావోస్ కు వెళ్లారు. విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, మంత్రులకు యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో విమానాశ్రయంలోనే ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని చంద్రబాబు కలుసుకున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా పలకరించుకున్నారు. మంత్రుల బృందంతో కలిసి ఎయిర్ పోర్ట్ లో ఫొటోలు దిగారు. తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు భుజంపై ఏపీ సీఎం చంద్రబాబు చేతులేసి, షేక్ హ్యాండ్ ఇస్తూ దిగిన ఫొటో ప్రస్తుతం వైరల్ గా మారింది. అనంతరం రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ఇరువురు సీఎంలు చర్చించుకున్నారు.

## ప్రపంచ రికార్డు సృష్టించిన ఇండియన్ ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో భారత ఆర్మీ కి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది. కదులుతున్న బైక్స్‌పై అత్యంత ఎత్తైన మానవ పిరమిడ్ (20.4 అడుగులు)ను నిర్మించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తద్వారా అసాధారణమైన ఫీట్‌ను సాధించింది. ఏడు మోటార్ సైకిళ్లపై 40 మంది 2 కిలోమీటర్ల మేర ప్రయాణించడం ద్వారా ఈ ఘనతను అందుకుంది. ఆర్మీలోని మోటార్ సైకిల్ రైడర్ డిస్‌ప్లే టీమ్‌ను 'డేర్ డెవిల్స్' అని పిలుస్తారు. ఈ టీమ్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. అంతేకాదు.. తమ ప్రదర్శనలతో అంతర్జాతీయ ప్రశంసలు కూడా అందుకుంది. ఈ టీమ్ ఇప్పటికే ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సహా 33 ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. 1935 నుంచి ఇప్పటి వరకూ డేర్‌డెవిల్స్ టీమ్.. గణతంత్ర దినోత్సవ పరేడ్‌లు, ఆర్మీ డే పరేడ్‌లు సహా ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో దాదాపు 1,600 మోటార్ సైకిల్స్ ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

## పవన్ కల్యాణ్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి: హరిరామ జోగయ్య

అమరావతి : కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు లేఖ రాశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2019 ఆగస్ట్ 3వ తేదీన ఈడబ్ల్యూఎస్ కోటాలో కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని హరిరామ జోగయ్య గుర్తు చేశారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కాపుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించి... కాపు లకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయలేదని విమర్శించారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ కాపు సంక్షేమ సేన హైకోర్టును కూడా ఆశ్రయించిందని తెలిపారు. తాము వేసిన పిటిషన్ పై వైసీపీ ప్రభుత్వం అభ్యంతరం తెలిపిందని చెప్పారు. 5 శాతం రిజర్వేషన్ అమలు చేయలేమని స్పష్టం చేసిందని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కాపులకు 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందిగా హైకోర్టులో రివైండ్ కౌంటర్ దాఖలు చేయాలని కోరారు. డిసెంబర్ 4న హైకోర్టులో జరిగిన విచారణలో గత ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ నే సమర్థిస్తూ అడ్వొకేట్ జనరల్ తన వాదనలను వినిపించారని చెప్పారు. ఈ నెల 28న పిటిషన్ పై మరోసారి విచారణ జరగనుందని తెలిపారు. ఈలోగా కాపు రిజర్వేషన్ పట్ల స్టాండ్ ఏమిటో కూటమి ప్రభుత్వం తెలపాలని అన్నారు. గతంలో చంద్రబాబు కాపులకు కల్పించిన ఐదు శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని కోరారు. కాపు రిజర్వేషన్ అంశంలో కలిసి పని చేద్దామని పవన్ కల్యాణ్ తనకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు.

## జగన్ బెయిల్ రద్దుపై రఘురామ పిటిషన్ పై సుప్రీంకోర్టులో కీలక పరిణామం

అమరావతి : వైసీపీ అధినేత జగన్ బెయిల్ రద్దు, మరో ధర్మాసనానికి కేసుల బదిలీకి సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్ కు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మార్చింది. గతంలో విచారణ జరిపిన జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం నుంచి జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ధర్మాసనానికి మార్చింది. గత 12 ఏళ్లుగా ట్రయల్ ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ధర్మాసనం ముందు రఘురామ తరపు న్యాయవాది శ్రీనివాసన్ వాదించారు. గత పదేళ్లుగా ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్ ను కూడా డిస్పోజ్ చేయలేదని చెప్పారు. సీబీఐ, నిందితులు కుమ్మక్కై కేసును ఒక్క అడుగు కూడా కదలనీయడం లేదని అన్నారు. డిశ్చార్జ్ పిటిషన్లపై ఎలాంటి నిర్ణయాలను వెలువరించకుండానే ఐదుగురు జడ్జీలు బదిలీ అయ్యారని... ఒక్క డిశ్చార్జ్ పిటిషన్ పై కూడా నిర్ణయం వెలువరించకుండానే జడ్జిలు బదిలీ కావడంలో కుట్రకోణం దాగి ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశామని... అయితే బదిలీ సాధ్యం కాదని గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని... అందువల్ల కేసు విచారణ పూర్తి స్థాయిలో జరగాలని కోరుకుంటున్నట్టు రఘురామ న్యాయవాది తెలిపారు. గత పదేళ్లుగా జగన్ బెయిల్ పై ఉన్నారని... సుప్రీంకోర్టు, హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ట్రయల్ లో జాప్యం జరుగుతోందని... కేసులో వాదనలు వినిపించేందుకు కొంత సమయం కావాలని సీబీఐ తరపున న్యాయవాది కోరారు. ఈ కేసును హైకోర్టు మానిటర్ చేస్తోందని... కేసు అక్కడ పెండింగ్ లో ఉందని జగన్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఈ క్రమంలో విచారణను వచ్చే సోమవారానికి ధర్మాసనం వాయిదా వేసింది.

## మన్మోహన్ సింగ్‌ను బొమ్మగా ఉంచి... సోనియా గాంధీనే పాలన సాగించారు: రఘునందన్ రావు



హైదరాబాద్ : యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్‌ను బొమ్మగా ఉంచి... సోనియా గాంధీనే పాలన సాగించారని, తద్వారా రాజ్యాంగానికి తూట్లు పొడిచారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. నెహ్రూ మొదలుకుని ఆ కుటుంబం అంతా రాజ్యాంగాన్ని అవమానించిందన్నారు. ఈరోజు సంగారెడ్డిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్వాతంత్రం రాకముందు నుంచే నెహ్రూ ఆపద్ధర్మ ప్రధానిగా ఉన్నారని పేర్కొన్నారు. రెండో తరంలో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఎమర్జెన్సీని విధించారని, రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకించి షాబానో కేసునే మార్చాలని... పార్లమెంట్‌లో చట్టం చేసి రాజ్యాంగ సవరణ చేశారన్నారు. ఆ తర్వాత మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పటికీ కూటమి అధ్యక్షురాలు సోనియా గాంధీనే పాలన చేశారని, ఇలా పలుమార్లు ఆ కుటుంబం రాజ్యాంగాన్ని అవమానించిందని మండిపడ్డారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో నాటి కేబినెట్ చేసిన చట్టాన్ని నేడు రాహుల్ గాంధీ చించివేసి మరోసారి రాజ్యాంగాన్ని అవమానపరిచారని మండిపడ్డారు. ఐదున్నర దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అవమానపరిచిందన్నారు. అధికారంలో లేనప్పుడు మాత్రమే రాజ్యాంగం, ప్రజలు గుర్తుకు వస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్ కపట నాటకాలను ప్రజలకు వివరించేందుకు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశమంతా ప్రచారం చేయాలని బీజేపీ నిర్ణయించిందన్నారు.

# 'డిప్యూటీ సీఎం' పదవి రచ్చ - హైకమాండ్ బ్రేక్, ఆ తరువాతే..!!

మొదటి పేజి తరువాయి



డిప్యూటీ సీఎం హెూదా కల్పించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. దీనికి కౌంటర్ గా జనసేన నేత లు సైతం స్పందిస్తున్నారు. లోకేష్ ను డిప్యూటీ సీఎం చేస్తే.. పవన్ ను సీఎం చేయాలనేది తమ అభిమతమని చెప్పుకొచ్చారు. దీంతో, ఇప్పుడు టీడీపీ హైకమాండ్ ఈ వ్యవహారం పైన నేతలకు వార్నింగ్ ఇచ్చింది. కూటమిలో చర్చించిన తరువాతనే నిర్ణయం ఉంటుందని తేల్చేసింది. టీడీపీ నాయకత్వం ఆగ్రహం జనసేనాని పవన్ ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్నారు. అయితే, హెూం మంత్రి పైన వ్యాఖ్యలు.. తిరుపతి తొక్కిసలాట ఘటనలో పవన్ స్పందించిన తీరుతో కొత్త రాజకీయం మొదలైంది. పవన్ చేస్తున్న వ్యాఖ్యలతో ప్రభుత్వం ఆత్మరక్షణలో పడుతోందనే అభిప్రాయం టీడీపీ నేతల్లో మొద లైంది. దీంతో, నేరుగా పవన్ ను టార్గెట్ చేయకుండా.. పవన్ తో పాటుగా లోకేష్ కు డిప్యూటీ సీఎం హెూదా ఇవ్వాలనే డిమాండ్ వ్యూహాత్మకంగా తెర మీదకు తీసుకొచ్చారు. అయితే, పవన్ హెూదా తగ్గకుండా మరెవరికీ డిప్యూటీ సీఎం హెూదా ఇవ్వకూడదని గతంలోనే నిర్ణయించారు. అయితే, ఇప్పుడు చంద్రబాబు సమక్షంలోనే పార్టీ నేతలు లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలని తమ డిమాండ్ తెర మీదకు తీసుకొచ్చారు.

డిప్యూటీ సీఎంగా లోకేష్ ఓకే, కానీ - జనసేన కీలక ప్రతిపాదన..!!

"డిప్యూటీ సీఎంగా లోకేష్ ఓకే, కానీ - జనసేన కీలక ప్రతిపాదన..!!" సోషల్ మీడియా వార్ తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో పవన్ టీటీడీ బోర్డు, అధికారులు క్షమాపణ చెప్పాలని పవన్ డిమాండ్ చేసారు. దీని పైన లోకేష్ స్పందించిన తీరు సైతం చర్చగా మారింది. పవన్ డిమాండ్ తో టీడీపీకి సంబంధం లేదని లోకేష్ వ్యాఖ్యానించారు. ఇక, తాజాగా చంద్రబాబు సమక్షంలోనే టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేసారు. దీని పైన చంద్రబాబు స్పందించ లేదు. డిప్యూటీ సీఎం పదవి పవన్ తో పాటుగా లోకేష్ కు ప్రతిపాదించటం పైన జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పవన్ ఏ విధంగా కూటమి అధికారంలోకి రావటానికి కారణమయ్యారో వివరిస్తూ పోస్టింగ్స్ పెడుతున్నారు. దీంతో, సోషల్ మీడియా వేదికగా టీడీపీ - జనసేన మద్దతు దారుల మధ్య వార్ కొనసాగుతోంది.

కూటమిలో చర్చించి తాజాగా జనసేన నేతలు సైతం సీరియస్ గా స్పందించారు.

లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ నేతలు ఎలా కోరుకుంటున్నారో.. తాము కూడా పవన్ సీఎం కావాలని కోరుకుంటున్నామని చెప్పుకొచ్చారు. దీంతో, కూటమిలో రచ్చ నియంత్రణకు టీడీపీ నాయకత్వం ముందుకు వచ్చింది. ఈ వివాదానికి ముగింపు పలకాలని ఆదేశించింది. అత్యుత్సాహం ప్రదర్శించవద్దని స్పష్టం చేసింది. ఏ నిర్ణయమైనా కూటమిలో చర్చించిన తరువాతనే ఉంటుందని తేల్చి చెప్పింది. ప్రస్తుతం సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనలో ఉన్నారు. దీంతో, ప్రస్తుతం ఈ వివాదానికి తాత్కాలికంగా ఎండ్ కార్డు పడినట్లు కనిపిస్తోంది. కానీ, కూటమిలో చర్చించిన తరువాత అని చెప్పటం ద్వారా లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయటం పైన .టీడీపీ ఇంకా ఆప్షన్ ఓపెన్ గానే ఉంచి నట్లు స్పష్టం అవుతోంది

## మారుతున్న లెక్కలు - కలిసొచ్చేదెవరికి..!!

మొదటి పేజి తరువాయి

ఏ నియోజకవర్గం నుంచి ఎవరెవరు పోటీలో ఉన్నారనే అంశం పైన స్పష్టత వస్తోంది. గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నా లోలోల మాత్రం ఓటరు నాడి పార్టీలకు అంతు చిక్కటం లేదు. మహిళా ఓటింగ్ ఈ సారి కీలకంగా మారబోతోంది. ఇదే సమయంలో గెలుపు పైన కొత్త అంచనాలు తెర మీదకు వచ్చాయి.

హెూరా హెూరీ పోరు

ఢిల్లీలో మూడు ప్రధాన పార్టీలు హెూరా హెూరీగా తల పడుతున్నాయి. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 1,040 నామినేషన్లు దాఖలు కాగా, ఉప సంహరణల తరువాత 981 నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించి, 477 తిరస్కరించారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రుల కుమారులైన బిజెపికి చెందిన పర్వేష్ వర్మ (సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు), కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్ (షీలా దీక్షిత్ కుమారుడు) న్యూఢిల్లీ స్థానంలో కేజ్రీవాల్‌తో తలబడుతున్నారు. ఈస్థానం నుంచి అత్యధికంగా 29 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు చేశారు. చివరకు 23 మంది పోటీలో నిలిచారు.

పార్టీలకు ప్రతిష్ఠాత్మకం

అదే విధంగా పటేల్ నగర్, కస్తూర్బా నగర్ స్థానాల్లో అత్యల్పంగా ఐదుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పాటుగా కొద్ది నెలల క్రితం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ల నాడి ఎలా ఉందనేది గమనించిన పార్టీలు.. ఇప్పుడు వారిని తమ వైపు తిప్పుకునేందుకు భారీగా హామీలు ఇస్తున్నాయి. సగం ఓట్లు మహిళలవే కావటంతో నగదు సాయం తో పాటుగా వారి కోసం కొత్త పథకాలను మేనిఫెస్టోల్లో చేర్చాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో 53.57 శాతం ఓట్లతో ఆమ్ ఆద్మీ పార్టీ 62 స్థానాలు గెలుచుకుంటే, 38.51శాతం ఓట్లతో బీజేపీ 8 స్థానాలకే పరిమితమైంది. 4.26 శాతం ఓట్లతో కాంగ్రెస్ ఒక్క సీటూ గెలవలేదు.

కలిసొచ్చేదెవరికిజి

కానీ, కొద్ది నెలల క్రితం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 54.35 శాతం ఓటర్లు మద్దతుగా నిలిచారు. కాంగ్రెస్ కు 18.91 శాతం ఓట్లు వచ్చాయి. కాగా, ఆప్ కు 24.17 శాతం మంది ఓటర్లు మద్దతు ఇచ్చారు. కానీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలకు భిన్నంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల తీర్పు ఉంటుందని విశ్లేషణలు వస్తున్నాయి. ఇక, హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో గెలుపు ద్వారా బీజేపీ ఢిల్లీలోనే తమదే విజయం అనే ధీమాతో ఉంది. కాంగ్రెస్ - ఆప్ వేర్వేరుగా పోటీలో ఉండటం తో తమకు కలిసి వస్తుందని అంచనాతో ఉంది. కాంగ్రెస్ గ్యారంటీలనే నమ్ముకోగా.. ఆప్ ఈ సారి గెలుపుకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. దీంతో, ఓటర్ల తీర్పు పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

## అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం .. భారత్ ప్రతినిధిగా జయశంకర్



న్యూఢిల్లీ : అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఈ రోజు (20వ తేదీ మధ్యాహ్నా) ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఇప్పటికే దేశ రాజధాని వాషింగ్టన్‌కు దేశ, విదేశీ ప్రతినిధులు చేరుకున్నారు. వాషింగ్టన్ డీసీలో ప్రస్తుతం మైనస్ 11 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండటంతో ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బహిరంగంగా కాకుండా కేపిటల్ హిల్ లోని రోటుండా ఇండోర్‌లో నిర్వహించనున్నారు. అయితే ట్రంప్ ప్రమాణ స్వీకారానికి భారత ప్రతినిధిగా కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరువుతున్నారు. ఇప్పటికే ఆయన వాషింగ్టన్ చేరుకున్నారు. మరో పక్క భారత వ్యాపార దిగ్గజం ముఖేశ్ అంబానీ దంపతులు కూడా ట్రంప్ ప్రమాణ స్వీకారంలో పాల్గొంటున్నారు. కాగా, ప్రమాణ స్వీకారం అనంతరం ట్రంప్ తొలి రోజే వందకుపైగా కీలక ఆదేశాలపై సంతకాలు చేస్తారు. అమెరికాలో సౌత్ సరిహద్దులు బంద్ చేయడంతో పాటు అక్రమ వలసదారులను వెనక్కి పంపడం లాంటి చాలా అంశాలపై సంతకం చేయనున్నారు. యూఎస్ సైన్యంలో ట్రాన్స్ జెండర్లను నిషేధించాలని ట్రంప్ నిర్ణయిస్తే ఒక్కసారిగా 15 వేల మంది ఉద్యోగం కోల్పోయే ప్రమాదం నెలకొందని భావిస్తున్నారు. పలు దేశాలపై అదనపు పన్నుల విధింపుపై ట్రంప్ ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తది..

మొదటి పేజి తరువాయి

క్యాలెండర్‌ను కేటీఆర్ ఆవిష్కరించి ప్రసంగించారు. 2014 జూన్ 2న కేసీఆర్ అధికారంలోకి వస్తే.. అదే నెల 21న హమాలీలను పిలిచి వారి సమస్యలపై మాట్లాడిండు. ఇలా హమాలీలతో భారతదేశంలో ఎవరూ లేకపోవచ్చు. ఐదేండ్లు సీఎం పదవి చేసినా వారి సమస్యలను తెలుసుకోని సీఎంలు ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చెమట చిందిస్తున్న కార్మికుల గురించి ఏ ముఖ్యమంత్రి కూడా పట్టించుకోలేదు. కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తది. క్రికెట్ మ్యాచ్‌కు కూర్చున్నట్టు కేసీఆర్ ప్రెస్ మీట్ల కోసం కరోనా సమయంలో కూర్చునేవారు. సార్ మాట వింటే ధైర్యం వస్తదని అనుకునే వారు చాలా మంది ఉండేవారు. ఆంధ్రాలో కూడా కేసీఆర్ మాటలను ఆసక్తిగా విన్న వారు ఉన్నారని కేటీఆర్ తెలిపారు.కరోనా వచ్చినప్పుడు ఇండ్లలో ఉంటున్నారు.. కొందరు స్వగ్రామాలకు వెళ్లిపోతున్నారు. ఇక హైదరాబాద్‌లో రోడ్లు, బిల్డింగ్‌లో పని చేసే కార్మికులు ఉన్నారు. మన రాష్ట్రంలో దాదాపు 35 లక్షల మంది కార్మికులు.. దేశంలోని వివిధ ప్రాంతాల వారు ఉన్నారు. 90 శాతం మంది కార్మికులు బయటోళ్లు ఉన్నారు. ఇటుక బట్టీల వద్ద, హెూటల్‌లో కార్మికులు ఇతర రాష్ట్రాల వారు ఉన్నారు. ఇలా 35 లక్షల మంది ఉన్నారని తేలింది. వాళ్లది నా రాష్ట్రం కాదు.. నాకు ఓట్లు వేసేటోళ్లు కాదని కేసీఆర్‌కు తెలుసు. కానీ మనస్సున్న ముఖ్యమంత్రి, కార్మికుల పక్షపాతి కాబట్టి.. వీళ్లు కార్మికులు కాదు.. మా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అని కేసీఆర్ అన్నారు. మీ కష్టం గురించి ఆయనకు తెలుసు. అభివృద్ధిలో మీరు భాగస్వాములు.. రేషన్ కార్డు, ఓటర్ కార్డు లేకపోవచ్చు. అయినా కూడా వెయ్యి రూపాయాలు జేబులో పెట్టి.. అన్నం పెట్టి, ఉచితంగా రైళ్లో మీ ఇంటికాడ దింపేసి వస్తానని చెప్పిన ఒకే ఒక్క సీఎం కేసీఆర్. అది కేసీఆర్ నాయకత్వం.. కార్మికుల పట్ల ఉన్న ప్రేమ అని కేటీఆర్ తెలిపారు.ముఖ్యమంత్రి అయ్యాకనే కేసీఆర్‌కు కార్మికులపై ప్రేమ రాలేదు. ఆనాడు కేంద్రంలో యూపీఏలో 2004లో చేరినప్పుడు కేసీఆర్‌కు ఓడరేవుల ఫోర్ట్ పోలియో ఇచ్చారు. ఆ ఫోర్ట్ పోలియే కావాలని డీఎంకే పంచాయితీ పెట్టింది. నేను ఈ పదవుల కోసం రాలేదు.. తెలంగాణ కోసం వచ్చామని, వారికి షిప్పింగ్ పోర్టపోలియో ఇవ్వాలని మన్మోహన్ సింగ్‌కు చెప్పిండు కేసీఆర్. 9 నెలల వరకు ఎలాంటి పదవి తీసుకోలేదు. ఆఖరికి పార్లమెంట్‌లో ప్రతిపక్ష బీజేపీ.. కేబినెట్‌లో ఫోర్ట్ పోలియో లేని మంత్రి ఉంటాడా..? అని మాట్లడితే మన్మోహన్ సింగ్.. కేసీఆర్‌ని పిలిచి ఫోర్ట్ పోలియో తీసుకోవాలంటే.. తెలంగాణ మీద ముందడుగు వేస్తే తీసుకుంటా అని చెప్పిండు. సరే అని చెప్పి.. ఏం ఫోర్ట్ పోలియో కావాలని అడిగారు. కార్మిక శాఖ ఏరికోరి తీసుకొని.. బీడీ కార్మికులకు నాడే దేశ వ్యాప్తంగా వేలాది ఇండ్లు మంజూరు చేశారు. అసంఘటిత కార్మికుల కోసం 2005లో కమిటీ వేశారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని వీడి బయటకు వచ్చారు. దాంతో అసంఘటిత కార్మికులను సంఘటితం చేసే పని అసంపూర్తిగా మిగిలిపోయింది అని కేటీఆర్ గుర్తు చేశారు.

## ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార కేసులో దోషికి జీవితఖైదు... సీఎం మమతా బెనర్జీ అసంతృప్తి!



న్యూఢిల్లీ : కోల్‌కతా ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార కేసులో తాజాగా వెలువడిన తీర్పుపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసంతృప్తి వ్యక్తం చేశారు. తామంతా దోషి సంజయ్ రాయ్ కి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశామని ఆమె పేర్కొన్నారు. కానీ, కోర్టు అతనికి జీవితఖైదు విధించిందని చెప్పారు. ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి బలవంతంగా సీబీఐకి బదిలీ చేశారని అన్నారు. ఒకవేళ పోలీసుల చేతుల్లోనే ఉంటే వారు దోషికి ఉరిశిక్ష పడేలా వందశాతం ప్రయత్నించే వారని సీఎం మమత పేర్కొన్నారు. అటు, ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ విద్యార్థులు కూడా సీల్దా కోర్టు దోషికి జీవితఖైదు విధించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారు న్యాయస్థానం ఎదుట ఆందోళనకు దిగారు. సంజయ్ రాయ్ కి ఉరిశిక్ష విధించాలని విద్యార్థులు నిరసన తెలిపారు. తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, సీల్దా కోర్టు తీర్పుపై హైకోర్టుకు వెళతామని ప్రకటించారు. కాగా, న్యాయస్థానం ఇది అత్యంత అరుదైన కేసు కేటగిరీలోకి రాదని, అందుకే సంజయ్ రాయ్‌కి మరణశిక్ష విధించలేమని పేర్కొంది. ఇదే అంశంపై కోల్‌కతా సీల్దా కోర్టు సీబీఐతో కూడా విభేదించింది.

# కౌన్ బనేగా తెలంగాణ బీజేపీ చీఫ్..? రేసులో ఆ ముగ్గురు.. ఎవరెవరంటే..

మొదటి పేజి తరువాయి

కౌన్ బనేగా తెలంగాణ బీజేపీ చీఫ్..? అంటూ కాషాయ పార్టీలో చర్చనీయాంశంగా మారింది.. అయితే.. ఇదే కొశ్చన్‌పై గతకొన్ని రోజులుగా పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌హాట్ డిబేట్స్ నడుస్తున్నాయ్. అయితే టీబీజేపీ అధ్యక్షుడి ఎన్నిక ఆల్ మోస్ట్ క్లైమాక్స్‌కి చేరుకుంది. షార్ట్‌లిస్ట్ సైతం సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో ముగ్గురు నేతలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. షార్ట్‌లిస్ట్‌లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు పేర్లు ఉన్నట్లు సమాచారం.. ఈ సారి తనకు ఛాన్స్ ఇవ్వాలంటూ బీజేపీ పెద్దల్ని కలిశారు రామచంద్రరావు.. పార్టీలో మొదట్నుంచి ఉండడం, ఆర్ఎస్ఎస్ మద్దతుతో.. అధ్యక్ష పదవి కోసం రామచంద్రరావు ప్రయత్నాలు చేస్తున్నారు. సునీల్ బన్సల్, బీఎల్ సంతోష్ సహా ముఖ్యనేతలతో.. ఇప్పటికే అధ్యక్ష పదవి ఆశిస్తున్న నాయకులు సమావేశమయ్యారు.. అయితే.. హైకమాండ్ మహిళా కోటాలో డీకే అరుణ పేరు పరిశీలిస్తున్నట్లు కూడా చెబుతున్నారు. రెడ్డి సామాజికవర్గ సమీకరణాలు డీకే అరుణకు ప్లస్ పాయింట్స్ గా చెబుతున్నారు.. అయితే.. ముగ్గురిలో రేసులో ఈటల రాజేందర్ ముందున్నట్లు చెబుతున్నారు. తెలంగాణలో బీసీ నినాదం వినిపించేందుకు ఈటల ఆప్షన్ అని.. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఈటలకు ప్లస్ పాయింట్ అవుతుందని చెబుతున్నారు. అయితే.. షార్ట్ లిస్ట్ లో ఉన్న పేర్లను పరిశీలించిన తర్వాత త్వరలోనే కొత్త అధ్యక్షుడిని మోదీ, అమిత్ షా ఫైనల్ చేయనున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి ప్లేస్‌లో గతకొన్ని రోజులుగా చాలా పేర్లే వినిపించాయి. ఈటలతో పాటు ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావు పేర్లు తెరపైకి వచ్చాయి. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఉంటారనే ప్రచారం కూడా జరిగింది. ఐతే అన్నీ తోసిపుచ్చుతూ.. ఇప్పుడు 3 పేర్లను షార్ట్‌లిస్ట్ చేసినట్టు తెలుస్తోంది. ఈటల, డీకే అరుణ, రామచంద్రరావు.. ఈ ముగ్గురిలో ఒకరు అధ్యక్ష బాధ్యతలు చేపట్టే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి..



### కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్ష పదవిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉండాలన్న నిబంధనేది లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌ను రాష్ట్ర నేతల ఏకాభిప్రాయంతో సెలెక్ట్ చేస్తారని, వారం రోజుల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నిక ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో తర్వాత ప్రెసిడెంట్ ఎవరో తెలిసిపోయిందని, బీఆర్ఎస్ అనేది ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అని, బీజేపీలో వచ్చే అధ్యక్షుడు ఎవరో ఎవరూ చెప్పలేరని కిషన్ రెడ్డి అన్నారు. కొత్త సభ్యత్వాలు,పోలింగ్ బూత్ కమిటీలు,మండల కమిటీలు పూర్తయ్యాయని జిల్లా కమిటీల ఎన్నిక ప్రక్రియ నడుస్తోందని తెలిపారు. 600 మండల కమిటీలు పూర్తి చేస్తే..అందులో 50 శాతంపైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలు ఇచ్చామని తెలిపారు. పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని స్థానిక సంస్థలి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని అన్నారు. తెలంగాణలో ఎవరితో పొత్తు ఉండదని, బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎక్కడా చెప్పలేదని, రాష్ట్ర ఆదాయ వనరులను చూసుకుని ఎన్నికల హామీలు ఇవ్వాలని ఆయన అన్నారు. హైదరాబాద్ మెట్రోఫేజ్-2 నిర్మాణానికి కేంద్ర సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

## సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివాహాది శుభకార్యాలలో భోజనం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పొదిలిలోని మందారం శివ శ్రీనివాసరావు గారు మరియు వారి సతీమణి వెంకట స్రవంతి గారి ఏకైక కూతురు ఎం చైత్రానిక పగిడిపల్లి గోత్రం ఈ పాప పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు మంచి భోజనం అందివాలన్న ఉద్దేశంతోటి దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం అందజేయడం జరిగింది. ఈ భోజనాన్ని ఈరోజు పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో తిరుగుతున్న నిరుపేదలకు మంచి భోజనం అందివ్వడం జరిగింది దీని సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ.ఈరోజు పాప చైత్రానిక పుట్టినరోజు సందర్భంగా భోజనం అందించినందుకు నాన్నగారు మందారం శివ శ్రీనివాసులు గారికి మరియు అమ్మగారు వెంకట స్రవంతి గారికి మరియు కుటుంబ సభ్యులు నరసమ్మ పట్నం వెంకటేశ్వర్లు, లక్ష్మీ ప్రియ, నారాయణమ్మ గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు, దేవల్ల ఆంజనేయులు, శ్రీను, బ్రహ్మారెడ్డి, రాధా , రంగ లక్ష్మి, గౌసియా తదితరులు పాల్గొన్నారు

## నూతన డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం జీవో విడుదల పట్ల హర్షం

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు డాక్టర్ దామోదర్ రాజనర్సింహ మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కి కృతజ్ఞతలు




అమరచింత (వనపర్తి ప్రతినిధి)(జనం రిపోర్టర్ ):మక్తల్ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో వైద్యారోగ్యమంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ ను కోరిన మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, వెంటనే స్పందించిన వైద్యారోగ్య మంత్రి గారు త్వరలో డయాలసిస్ సెంటర్ మక్తల్ లో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో100 నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేసిన మక్తల్ లో మాత్రం డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు నోచుకోలేదు, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకొనిమక్తల్ నియోజకవర్గ కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కు కృషి చేసిన మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్త పరచడం జరిగింది, మక్తల్ నియోజవర్గంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలు సుమారు 100కు పైగా కిలోమీటర్లు ప్రయాణించి డయాలసిస్ సేవలు పొందాల్సి వస్తుందని, ఇది డయాలసిస్ రోగులకు చాలా ఇబ్బందిగా మారిందని ఎమ్మెల్యే ఆలోచన చేసి వైద్యారోగ్య మంత్రితో ఇక్కడి డయాలసిస్ రోగుల పరిస్థితిని వివరించడం జరిగింది ,డయాలసిస్ సెంటర్లను ప్రారంభించేందుకు ప్రభుత్వ నుండి జీవో రావడం సంతోషధాకరమైన విషయం డయాలసిస్ రోగులకు ఉపశమనం కలుగుతున్న అంశం, ఎమ్మెల్యే గారు ప్రత్యేక చొరవ తీసుకొని డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన సందర్భంగా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది, ఈనెల 21న వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా డయాలసిస్ సెంటర్ ప్రోగ్రాం ప్రారంభోత్సవం జరుగుతుండేది కానీ మంత్రిగారు కర్ణాటక రాష్ట్రంలో ప్రోగ్రాం లో పాల్గొంటున్నందువల్ల రేపటి కార్యక్రమం రద్దు అవ్వడం జరిగింది, త్వరలోనే డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహ సమయం తీసుకొని డయాలసిస్ సెంటర్ ను ప్రారంభిస్తామని నాయకులు తెలిపారు.

## మేము ఎవరి మాట వినం!! ఏ అధికారైనా మాదారికి రావాల్సిందే!!!





నార్పల(జనం రిపోర్టర్ ):నార్పల మండల కేంద్రంలో ఉన్న పాత బస్టాండు నందలి ఆటోలు ఇష్టారాజ్యంగా నిలబెట్టుతూ ఉండడం గమనార్హం. రెండు లేక మూడు సంవత్సరాల క్రితం ఆటోలు నిలబెట్టుకోవడానికి పంచాయతీ అధికారులు పంచాయతీ కాంప్లెక్స్ వెనుక వైపు వున్న కూతలేరు వంక సమీపంలో ఒక ఆటో స్టాండ్ ను నిర్మించడం జరిగింది. కానీ ఈ ఆటో స్టాండ్ లో ఆటోలు నిలబడకపోగా ముళ్లపొదల చెట్లతో ఆటో స్టాండ్ అంతా నిండిపోవడం విశేషం. పాత బస్టాండు నందు ప్రయాణికులు నిలబడడానికే స్థలం లేక విలువిల్లాడుతుంటే, బస్సులు బస్టాండ్లో తిప్పుకొని రావడానికి నానా అవస్థలు ఆర్టీసీ బస్సు డ్రైవర్లు పడుతున్నారు. గతంలో పలుమార్లు ఆటోలు బస్టాండ్ లో నిలుపుకోవడం వలన ఆర్టీసీ బస్సులు వెనుక వైపు తిప్పుకొను క్రమంలో ఆటోలను ఢీకొట్టడం, ఆర్టీసీ సిబ్బందికి మరియు ఆటోల వారికి ఘర్షణలు జరగడం వంటి సంఘటనలు అనేకంగా వున్నాయి. ఈ మధ్యనే మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల ఆటో స్టాండ్ ని మరమ్మతులు చేయించి ప్రారంభించారు. అలాగే ఆటోలు బస్టాండులో నిలబడితే వెయ్యి రూపాయలు అపరాధ రుసుము ఉంటుందని ఆటో డ్రైవర్ల అందరికీ తెలిసేలా చెత్త ట్రాక్టర్ ద్వారా చాటింపు వేయించినది. అయినప్పటికీ ఆటో వాళ్ళు పంచాయతీ కార్యదర్శి ఆదేశాలను బేఖాతరు చేసి పాత బస్టాండ్ లోనే ఆటోలను నిలుపుతూ ఉండడం గమనార్హం. ఒక ప్రభుత్వ అధికారి ఆదేశాలు పాటించకపోగా కూరలో కరివేపాకు లాగా అధికారి ఆదేశాలను తీసివేయడం హాస్యాస్పదంగా ఉందని ప్రజల భావన. ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన ఆటో స్టాండ్ ఎప్పుడు పూర్తిగా ఉపయోగంలో వస్తుందో! అసలు రాదో!! అధికారులకే తెలియాలని ప్రజలు మల్ల గుల్లాలు పడుతున్నారు.

## ప్రయాణికుల కష్టాలు ప్రభుత్వ అధికారులకు పట్టవా !!!



నార్పల (జనం రిపోర్టర్ ): నార్పల మండల కేంద్రంలో ఉన్న పాత బస్టాండ్ ఆవరణంలో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. నార్పల నుండి అనంతపురం, ధర్మవరం, తాడిపత్రి, మరియు చుట్టుపక్కల పలు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు రోజుకు రమా రమి వందల సంఖ్యలో ఉంటారు. బస్ షెల్టర్ గురించి ప్రత్యేక కథనాలు పత్రికలలో గతంలో ఎన్నోమార్లు ప్రచురించినప్పటికీ సంబంధిత



ప్రభుత్వాధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేకపోవడం గమనార్హం. గంతంలో మండల ప్రజలు మరియు రాజకీయ నాయకులు అధికారులకు పలుమార్లు వినతి పత్రం ఇచ్చినా కూడా ఇచ్చిన వినతి పత్రాలన్నీ చెత్తకుండీలకే పరిమితమవ్వడం విశేషం. సంబంధిత ప్రభుత్వాధికారులు సాటి ప్రయాణికులతో పాటు బస్ షెల్టర్ లేక బస్టాండ్ లో కావలసిన బస్సు కోసం గంటలతరబడి నిలబడితే వారికి తమ సమస్యలు తెలుస్తాయని ప్రయాణికుల వాదన. రాజకీయ నాయకుల స్వార్థాలకు సంబంధిత ప్రభుత్వాధికారులు తలొగ్గినంత కాలం బస్సు షెల్టర్ నిర్మాణం ఏ ప్రభుత్వ అధికారి చేపట్టలేదని ప్రయాణికులు ఘంటాపథంగా గా చెప్పడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు తమ మొద్దు నిద్రని వీడి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల సౌకర్యార్థం త్వరితగతిన బస్సు షెల్టర్ ని నిర్మించాలని ప్రయాణికులు కోరుచున్నారు.



## గణతంత్ర దినోత్సవ పెరేడ్ కు సెయింట్ థామస్ విద్యార్థి ఎంపిక

పొన్నూరు(జనం రిపోర్టర్ ):గణతంత్ర దినోత్సవ పెరేడ్ కు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు ప్రాతినిధ్యం వహించడానికి పొన్నూరు పట్టణానికి చెందిన సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి అభయ్ సింగ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రోజ్ థామస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగే పేరెంట్ లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తరఫున జిల్లా అధికారులు ఎంపిక చేసినట్లు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్లో గ్రామాలలో పొలాలు రీ సర్వే



పెదకాకాని (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ మహాకూటమి ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా గట్టి చర్యలతో చేపడుతున్న గ్రామాలలో పొలాలు రీ సర్వే కార్యక్రమంలో భాగంగా పొన్నూరు నియోజకవర్గంలో





పెదకాకాని మండలం అన్నమర్లపూడి గ్రామపంచాయతీలో రి సర్వే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ధూళిపాల నరేంద్ర కుమార్ గారు మరియు పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సంపూర్ణ పారిశుద్ధ్యనికి ప్రజలు సహకారించండి. ఎమ్మెల్యే ధూళిపాళ్ల.,



పొన్నూరు(జనం రిపోర్టర్ ):సంపూర్ణ పారిశుధ్యత (ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ) కార్యక్రమం లో భాగంగా గుంటూరు డయాసిన్ సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సోసైటీ వారి ఆధ్వర్యంలో సోమవారం పెదకాకాని మండలం అనుమర్లపూడి గ్రామం ఎస్సీ కాలనీలో 50 ఫ్యామిలీ టాయిలెట్స్ ను ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ప్రారంభించారు. ప్రజలందరూ సంపూర్ణ పారిశుద్ధ్యంకు సహకరించి ఆరోగ్యంగా జీవించాలని ఎమ్మెల్యే




ధూళిపాళ్ల కోరారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న డయాసిస్ సోషల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వారి నీ ఆయన అభినందించారు.ఫాదర్ ఉన్నం కిరణ్ , ఫాదర్ జ్యోతిరాజు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, వార్డు నెంబర్లు, బూత్ కన్వీనర్లు,పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ కాపు సంఘం

### శ్రీ యెర్రం శెట్టి నాగరాజును గుంటూరు జిల్లా కన్వీనర్ గా నియమాకం



పెదకాకాని (జనం రిపోర్టర్ ):20/01/2025. వ తేదీన శ్రీ ఎర్రంశెట్టి నాగరాజు గారు కొప్పురావూరు గుంటూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అను వారిని జాతీయ కాపు సంఘం గుంటూరు జిల్లా కన్వీనర్ గా 20 1 2025 వ తారీఖున జాతీయ కాపు సంఘం కార్యాలయంలో నియమిస్తూ జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు గారు ఉత్తర్వులు జారీ చేశారు అని తెలియపరచడం జరిగినది ఎర్రం శెట్టి నాగరాజుకు మీకు ఇచ్చిన ఈ బాధ్యతను మన కాపు సంఘం కులం వారికి అన్నివేళలా ఉపయోగపడతారు అని తెలియపరిచారుఎర్రం శెట్టి నాగరాజు మాట్లాడుతూ నన్ను జాతి కాపు సంఘం గుంటూరు జిల్లా కన్వీనర్ గా నియమించిన వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు కర్ణ మురళి కృష్ణ నాయుడు గారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అలాగే గుంటూరు జిల్లాలో ఉన్నటువంటి కాపు సంఘం కులం కోసం కష్టపడి పని చేస్తానని వాళ్ల రుణం తీర్చుకుంటారని తెలియపరిచారు



జాతీయ కాపు సంఘం NATIONAL KAPU COMMUNITY

20-01-2025

శ్రీ యెర్రంశెట్టి నాగరాజు గారు , కొప్పురావూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ అను వారిని **జాతీయ కాపు సంఘం గుంటూరు జిల్లా కన్వీనర్ గా** 20-01-2025 వ తారీఖున జాతీయ కాపు సంఘం కార్యాలయం లో నియమిస్తూ జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు **కర్ణ మురళీ కృష్ణ నాయుడు** గారు ఉత్తర్వులు జారీచేసారు అని తెలియ పరచడం అయినది. మీకు ఇచ్చిన ఈ బాధ్యతను మన కులం వారికి అన్నివేళలా ఉపయోగ పడతారు అని ఆశిస్తున్నాము.!

Note: జాతీయ కాపు సంఘం లో మీకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించకపోయిన యెడల తొలగించే అధికారం జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు శ్రీ కర్ణ మురళీ కృష్ణ నాయుడు గారికి ఉంటుంది. కావున మీకు ఇచ్చిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారని కోరుచున్నాను.

JKS

Yours sincerely,
(K M K Naidu)

# 122/B2 , 3rd floor, Tanvi Arcade, Janasena Party Office Road, Ratnala Cheruvu, Mangalagiri-522503
Call :81257 68273, 81869 99679 E-mail : bharathimurali53@gmail.com
www.jathiyakapusangam.org / NationalKapuCommunity

## సంపూర్ణ పారిశుద్ధ్యత (ప్రతి ఇంటికి మరుగుదొడ్డి)



పెదకాకాని (జనం రిపోర్టర్ ):సంపూర్ణ పారిశుద్ధ్యత (ప్రతి ఇంటికి మరుగుదొడ్డి) కార్యక్రమంలో భాగంగా గుంటూరు డయాసిన్ సోషల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పూడి గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించబడిన 50 ఫ్యామిలీ టాయిలెట్స్ లను



ప్రారంభిస్తున్న పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారు ఫాదర్ ఉన్నం




కిరణ్ గారు మరియు ఫాదర్ జ్యోతి రాజు గారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండలం గ్రామ నాయకులు వార్డు మెంబర్లు బూత్ కన్వీనర్లు పార్టీ అను బంధ కమిటీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేసినా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కి ధన్యవాదాలు



ఆత్మకూరు (వనపర్తి ప్రతినిధి) (జనం రిపోర్టర్ ): నియోజకవర్గంలోని మక్తల్, ఆత్మకూరు మండల కేంద్రాల ప్రభుత్వ ఆస్పత్రుల్లో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి కి ఆత్మకూరు మండల మున్సిపాలిటీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్ మాజీ మక్తల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్ సీనియర్ నాయకులు రహమతుల్లా కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఇక్కడ డయాలసిస్ సెంటర్ లేనందువలన సుదూర ప్రాంతాలకు వెళ్లి హైదరాబాద్,మహబూబ్ నగర్,,కర్నూల్ వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యయ ప్రయాసలకు నోచుకోని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనే విషయాన్ని గుర్తు చేస్తూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ దృష్టికి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్ళి జీవో, నెం .201 తో ఆత్మకూరు ప్రజల చిరకాల కోరిక అయిన డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి ధన్యవాదాలు తెలిపారు. 50 పడకల ఆసుపత్రి భూమి పూజకు రావాల్సిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పర్యటన అనివార్య కారణాల వలన వాయిదా పడిందన్నారు. త్వరలోనే మంత్రి పర్యటన వివరాలు తెలుపుతామన్నారు.అదేవిధంగా 26 నుండి ప్రారంభమయ్యే 4 పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమనికి సంబంధించి రేపటి నుండి జరిగే గ్రామ సభల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేవిధంగా కృషి చేయాలని అధికారులను, కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు ఈ కార్యక్రమంలో మొట్లంపల్లి మాజీ సర్పంచ్ నాగన్న, జూర్యాల, రేజింతల రాజు,తిప్పంపల్లి రాజు, ఆరేపల్లి యువజన నాయకులు రవి , గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఎం మండల కార్యదర్శి ఎస్ రాజు




ఆత్మకూర్ (వనపర్తి ప్రతినిధి)(జనం రిపోర్టర్ ):సంగారెడ్డిలో ఈనెల 25 నుండి 28 వరకు జరుగు సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ రాజు కోరారు. సోమవారం త్మకూరు పట్టణంలో రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద సిపిఐ(ఎం )పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మహిమూద్, మండల కార్యదర్శి ఎస్ రాజు మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుండి 28 వరకు రాష్ట్ర మహాసభలు జరుగుతాయని వారు పేర్కొన్నారు. మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ ,బీవి రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో అసంఘటిత కార్మికులు సమస్యలు చర్చించి ,భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో ,భారతీయుడు, మునెప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత

## మాసోత్సవాలపై సిబ్బంది సిబ్బందికి అవగాహన




పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు ఆర్టీసీ డిపో లో సోమవారం రోడ్డు భద్రతా మాసో త్సవాలపై ఆర్టీసీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెనాలి ఎం వి ఐ అధికారి టి.రాఘవరావు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత యాదృచ్ఛికంగా జరుగుతున్న సంఘటనలు వివరిస్తూ డ్రైవర్లు డ్యూటీ చేయు సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు డ్యూటీ చేయు సమయములో తీసుకోవలసిన ఆరోగ్య సూత్రాలపై అవగాహన సిబ్బంది రోడ్డు భద్రత మాస ఉత్సవాలను పాటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ టి అజిత కుమారి పాల్గొన్నారు.

## అతి వేగం ప్రమాదాలకు కారకం




బాపట్ల (జనం రిపోర్టర్ ):అతి వేగం ప్రమాదాలకు కారకం అని బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.నజీర్ షేక్ అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖా నెహ్రూ యువ కేంద్ర గుంటూరు, జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్ మరియు బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యములో జాతీయ భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి ట్రాఫిక్ వాలంటీరింగ్ కార్యక్రమం బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగం గా బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ కు చెందిన 25 మంది విద్యార్థులు ట్రాఫిక్ నియంత్రణ మరియు రహదారి భద్రతా ప్రమాణాలపై ప్రజలకు అవగాహనా కల్పించడానికి ముందుకు వచ్చారు. గుంటూరు నెహ్రూ యువకేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి అద్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమం లో డా. నజీర్ షేక్ మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలని ప్రతి ఒక్కరూ పాటించాలని, అతి వేగం ప్రమాదానికి దారి తీస్తాయని అన్నారు. బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి బి వి రంగారావు మాట్లాడుతూ వాహన దారులు కొద్దిపాటి జాగ్రత్తలుతీసుకుంటే ప్రమాదాల నుంచి దూరమయ్యే అవకాశం ఉంది అన్నారు అలాగే ట్రాఫిక్ వాలంటీర్లు గా ముందుకు వచ్చిన విద్యార్థులును అభినందించారు. వాలంటీర్లకు మై భారత్ టి షర్ట్స్, కాప్ లను అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ డీన్, స్టూడెంట్ అఫైర్స్ మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫిసర్ డా. డి నిరంజన్ బాబు, రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ డా.ఈ నరేంద్ర కుమార్, బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ పి సుబ్బారావు పాల్గొన్నారు

## ప్రోస్థోడాంటిక్స్ డే సందర్భంగా

## పేదలకు ఉచిత దంత వైద్య సేవలు

పెదకాకాని(జనం రిపోర్టర్ ):జనవరి 22వ తేదీ ప్రోస్థోడాంటిక్స్ డే సందర్భంగా పేదలకు ఉచిత తంత్ర వైద్య సేవలు అందిస్తామని సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ ,ఎల్ ,కృష్ణ ప్రసాద్ గారు తెలిపారు ఇందులో భాగంగా పూర్తిగా మరియు పాక్షికంగా పళ్ళు లేని వారికి తీసి పళ్ళు పెట్టుకొని పళ్ళు చెట్లు ఉచితముగా కట్టబడును దీని కొరకు జనవరి 22వ తేదీ 23 తేదీ లలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల లోపు శివ దంత వైద్య కళాశాలలోని కట్టుడు పళ్ళు విభాగంలో పేర్లు నమోదు చేసుకోవలెను వివరాలకు డాక్టర్ జి , ఫణి కృష్ణ(ఫోన్ నెంబర్.8688893043) డాక్టర్ నాగ ఫణింద్ర(ఫోన్ నెంబర్. 6301932833) లను సంప్రదించ గలరు గమనిక: ఈ అవకాశం పూర్తిగా మరియు పాక్షికంగా పళ్ళు లేని వారికి మాత్రమే ఇట్లు (డాక్టర్,, ఎల్ కృష్ణ ప్రసాద్)కళాశాల డీన్

## రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభం...

## తీసేసే నాధుడే లేడా???



నార్పల(జనం రిపోర్టర్ ): మండల కేంద్రంలోని గాంధీ సర్కిల్ నందు గల నాలుగు రోడ్ల కూడలిలో అడ్డంగా విద్యుత్ స్తంభం ఉండడం గమనార్హం. రోడ్డుకు అడ్డంగా వున్న ఈ విద్యుత్ స్తంభాన్ని తీసివేయమని గతంలో పలుమార్లు దినపత్రికలలో ప్రచురించిన కూడా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటం గమనార్హం. ఈ విద్యుత్ స్తంభం నుంచి కరెంటు తీగలు అడ్డదిడ్డంగా ఉంటూ రహదారిలో వెళ్లే వాహనములకు అందుబాటులో ఉండే విధంగా ఉంటున్నాయని ప్రజల భావన. ఇప్పటికైనా విద్యుత్ అధికారులలో కనువిప్పు కలిగి రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి రాబోవు ప్రమాదం నుంచి బయటపడేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## దొంగ పెన్షన్లు పొందుతున్న వారికి బిగ్ షాక్!!!



నార్పల(జనం రిపోర్టర్ ):నార్పల మండల పరిధిలో వివిధ అనారోగ్య అంగ వైఖల్యాల ద్వారా పింఛన్లు పొందుతున్న పింఛనుదారులకు మరియు వివిధ రకాల దొంగ పెన్షన్లు పొందుతున్న పింఛన్ దా రులకు రాష్ట్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. వివరాలలోకి వెళితే పింఛన్ వెరిఫికేషన్ మరియు రి అసిస్మెంట్ కొరకు ప్రభుత్వ వైద్య బృందం వారు పింఛన్లు వెరిఫై చేయుటకు సచివాలయాల వారిగా డోర్ టూ డోర్ తనిఖీ చేయుటకు 22-1-2025 నార్పలలో వున్న సచివాలయాలు 1,2,3 మరియు గంగనపల్లి, గూగుడు సచివాలయల పరిధిలో తనిఖీ చేపడుతారు. మిగిలిన గ్రామాల సచివాలయాల పరిధిలో 27-1-2025 తేదీన ఇంటింటికి తనిఖీ అధికారులు రావడం జరుగుతుంది. తనిఖీ అధికారులు పెన్షన్ పరిశీలనకు ఇంటింటికి 22-1-2025 మరియు 27-1-2025 తేదీలలో ఉదయం నుండి సాయంత్రం వరకు పెన్షన్ల పరిశీలన చేస్తారు. పెన్షనర్లు అందుబాటులో ఉండి ప్రభుత్వ వైద్య బృందం వారికి సహకరించి, సదరు డాక్యుమెంట్స్ కాపీలను సమర్పించవలెనని మండల ఎంపీడీవో గంగావతి కోరారు.

## ప్రైవేటు ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేత




పొన్నూరు (జనం రిపోర్టర్ ):ప్రైవేట్ సెక్టార్లో ప్రతిభావంతులను ప్రోత్సహించడమే ధ్యేయంగా సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ పనిచేస్తోందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో స్పెల్టో ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే నేషనల్ ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు సెక్టార్ లో ప్రతిభావంతులను ప్రోత్సహించటం ఆర్గనైజేషన్ చేస్తున్న మంచి కార్యక్రమం అన్నారు. మంచిని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అన్నారు. స్పెల్టో పలు సందర్భాలలో ప్రైవేట్ సెక్టార్ లో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నటువంటి వారిని గుర్తించి అవార్డులు అందజేస్తూ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తాను కూడా భాగస్వామిని కావడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో పనిచేస్తున్న ఉద్యోగులను ఆయా ప్రభుత్వాలు వివిధ సందర్భాలలో సముచిత స్థానం కల్పించి ప్రోత్సహిస్తున్నాయన్నారు. ప్రభుత్వంతో దీటుగా ప్రైవేట్ సెక్టార్ లో కూడా ప్రతిభావంతులు ఉన్నారని, వారిని ప్రోత్సహించడంలో ప్రభుత్వాలు మొగ్గు చూపడం లేదన్నారు. ఇలాంటి వారిని కూడా ప్రోత్సహించి సంఘంలో సముచిత స్థానం కల్పించాలన్నదే స్పెల్టో ప్రధానోద్దేశం అన్నారు. సెల్టో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి నాగయ్య మాట్లాడుతూ ఈ ఆర్గనైజేషన్ ద్వారా సమాజంలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ గుర్తింపుకు నోచుకోలేకపోతున్నారన్న ఆవేదనతో ఆర్గనైజేషన్ ద్వారా ఆ లోటును భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఇంతటి మంచి కార్యక్రమాలు నిర్వహించేందుకు తనకు అన్ని రకాలుగా వెన్ను దన్నుగా నిలుస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన సంస్కృత అధ్యాపకులు, కవి, విమర్శకులు, ఉపన్యాసకులు ఎస్ ఏ టి ఎస్ ఆచార్య మాట్లాడుతూ స్పెల్టో సేవలు ఎన్నటికీ మరువలేని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని స్పెల్టో ప్రతిభావంతులైన మహిళా అధ్యాపకులను, ఉపాధ్యాయులను, ప్రొఫెసర్లను, స్కాలర్సును, డైరెక్టర్స్ ను సత్కరించడం వారి బాధ్యతను మరింత పెంచడంతోపాటు గుర్తు చేయడం అన్నారు. రాబోయే రోజులలో ఈ ఆర్గనైజేషన్ మరిన్ని కార్యక్రమాలతో జాతీయస్థాయిలో సేవలందించాలని, ఈ కార్యక్రమాలు చేస్తున్నటువంటి ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, డాక్టర్ పి నాగయ్య, ఆర్గనైజేషన్ సభ్యులందరికీ భగవంతుడు పూర్తిస్థాయిలో ఆశీస్సులు అందజేయాలని ఆయన అన్నారు. కొండూరు కనకవల్లి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో తెలుగు సంస్కృత అధ్యాపకురాలుగా పనిచేస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. ఇలాంటి ఉత్తములను గౌరవించడం, సన్మానించుకోవడం, అవార్డులు అందించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. సావిత్రిబాయి పూలే అవార్డులందుకున్నటువంటి ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.

## హిరేతుర్పి గ్రామంలో

## ఘనంగా శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన



గుడిబండ :(జనం రిపోర్టర్ ):మండలం పరిధిలో హిరేతుర్పి గ్రామంలో శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,మరియు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, హాజరయ్యారు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం తీర్థం ప్రసాదము పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దన్నకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి,బూదిపల్లి జయరామప్ప,మాజీ ఎంపిటిసి భోజరాజు,క్లస్టర్ ఇంచార్జిలు లక్ష్మీనరసప్ప, భీమరాజు,కసాపురం చిత్తప్ప, రవి స్వామి,కర్రీయన్న,దాసప్ప,నాగరాజు, వెంకటేష్ స్థానిక నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్ లెజెండ్ అవార్డుకు ఎంపికైన చక్రపాణి



ఏలేశ్వరం(జనం రిపోర్టర్ ):ఏలేశ్వరం కు చెందిన ప్రముఖ చిత్రకళాకారుడు తూమురౌతు చక్రపాణిని కోనసీమ చిత్రకళా పరిషత్ పోటీల్లో ఆర్ట్ లెజెండ్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు చక్రపాణి అమలాపురంలో జరిగిన 35వ అంతర్జాతీయ కోనసీమ చిత్రకళా పరిషత్ బ్రహ్మోత్సవాల్లో ఈ అవార్డు స్వీకరించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల నిర్వాహకులు, కోనసీమ చిత్రకళాపరిషత్ వ్యవస్థాపకుల కొరసాల సీత రామస్వామి మాట్లాడుతు చిత్రకారులను ప్రోత్సహించి ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడమె సంస్థ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ శిల్పి రాజ్ కుమార్ వడియార్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు.పణి కుమార్ చిత్రీకరించిన కృష్ణాష్టమి చిత్రమునకు గాను ఆర్ట్ లెజెండ్ అవార్డును వడియార్ చేతుల మీదుగా అందజేశారు. చిత్రలేఖనంలో ఫణి కుమార్ కనపరచిన ప్రతిభను ప్రశంసించారు. పణి కుమార్ చిత్రలేఖనంలో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకుని ప్రపంచ చిత్రకారుడిగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ఏలేశ్వరం పట్టణ ప్రజలు పలువురు చక్రపాణినికి అభినందనలు తెలియజేశారు.



## స్మశాన వాటిక స్థలమును నిర్ణయించమని మండల తాసిల్దార్ కి విజ్ఞాపన

### సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ వెంకటేశ్వరరావు



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్ అధ్యక్షతన పూర్వ అధ్యక్షులు కూరాకుల.రాజా ఆధ్వర్యంలో తూర్పు లక్ష్మీపురం గ్రామంలో స్మశాన వాటిక స్థలమును నిర్ణయించమని మండల తహసిల్దార్ వెంకటేశ్వరరావు ని కలిసి విజ్ఞాపన చేయడం జరిగింది తూర్పు లక్ష్మీపురం గ్రామంలో సుమారు 50 సంవత్సరాలు నుంచి మాకు స్మశానం లేదు. అని అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం కిమ్మూరు గ్రామంకి మేము వెళితే అక్కడ ప్రజలు తో మాకు ఇబ్బంది ఉండకూడదు అని మాకంటూ మా గ్రామానికి ఒక స్మశానం ఖచ్చితంగా ఉండాలని ఫిర్యాదు చేయడం జరిగింది. తహసిల్దార్ సానుకూలంగా స్పందించి వారం రోజుల్లో మీకు స్థలాన్ని ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పతివాడ వెంకటేశ్వరావు మండల నాయకుడు బండారు సూరిబాబు కి.నాగు కర్రెడ్ల యేసు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ లారాకు

## ప్రతిష్టాత్మక సిస్కో నెట్ ఎకార్డ్ ఎక్సలెన్స్ అవార్డు



పొన్నూరు (జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక సిస్కో నెట్ ఎకాడ్ ఎక్సలెన్స్ అవార్డ్ లభించినదని కళాశాల ప్రిన్సిపల్ డా. కె. ఫణీంద్ర కుమార్ సోమవారం తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశావ్యాప్తంగా సిస్కో నెట్ ఎకాడ్ సంస్థతో 150 కళాశాలలు అనుసంధానమై ఉన్నాయని, అందులో కేవలం 13 కళాశాలలకు మాత్రమే ఈ పురస్కారం లభించిందన్నారు. వీటిలో విజ్ఞాన్స్ లారా ఒకటైనందుకు సంతోషముగా ఉందన్నారు. సిస్కో నెట్ ఎకాడ్ వారిచే నిర్వహించబడిన నెట్ వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రామింగ్ మరియు ప్యాకెట్ ట్రేసర్ అనే అడ్వాన్స్ కోర్సులలో విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తీర్ణత పొంది 8600 సర్టిఫికెట్స్ సాధించినందుకు గాను ఈ పురస్కారం లభించినదని తెలియజేసారు. సిస్కో కంపెనీ వారు వివిధ బహుళజాతి సంస్థల అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీస్‌లో శిక్షణ ఇవ్వటం వలన ఉద్యోగ అవకాశాలు మెరుగు అవ్వటమే కాకుండా ఇంటర్న్‌షిప్‌లు మరియు అకాడమిక్ ప్రాజెక్ట్స్ చేయటానికి దోహద పడుతున్నాయని పేర్కొన్నారు. విజ్ఞాన్స్ లారా కళాశాలకు ఈ ప్రతిష్టాత్మక సిస్కో నెట్ ఎకాడ్ ఎక్సలెన్స్ అవార్డ్ లభించినందుకు విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య కళాశాల ప్రిన్సిపల్‌ను, ఆయా విభాగ డీన్లు, విభాగాదిపతులను, అధ్యాపకులను మరియు సర్టిఫికెట్స్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

## ఆర్డీవో కార్యాలయం గ్రీవెన్స్ కు 13 అర్జీలు నమోదు



(జనం రిపోర్టర్ ): సైనిక రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, రేపల్లె యందు శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది. 1. చెరుకుపల్లి మండలం గుళ్ళ పల్లి గ్రామ కాపురస్తులైన దాసరి రాజారావు అనువారు గుళ్ళపల్లి గ్రామం నందు తనకు గల భూమిని కొలిచి హద్దులు చూపించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 2. రేపల్లె మండలం ఉప్పూడి గ్రామకాపరస్తులైన ఎస్ శ్యామల దేవి అనువారు ఉప్పూడి గ్రామంలో గల తన భూమిని సర్వే చేసి సర్వే సర్టిఫికేట్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. రేపల్లె మున్సిపాలిటీ గ్రామకాపరస్తులైన వ్యాకరణం పుష్పావతి అనువారు తన ఇంటి వద్ద గల హొటల్ నుంచి తన ఇంటి మీదకు బూడిద వస్తున్నదని కావున తన సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4. చెరుకుపల్లి మండలం గుళ్ళ పల్లి గ్రామ కాపరస్తులైన గురిందపల్లి రామారావు అన్నవారు తన ఇంటి స్థలమును కొలిచి హద్దులు చూపించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 5. రేపల్లె మున్సిపాలిటీ నుండి రామాయణం దుర్గాప్రసాద్ అనువారు రేపల్లె మూడో వార్డులోని విజయదుర్గ రైస్ మిల్ నుంచి నల్లని మసి వెలువడుట వలన ఆ రైస్ మిల్ ప్రక్కన గల 60 కుటుంబాల వారు ఇబ్బంది పడుతున్నారు అని కావున సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 6. రేపల్లె మున్సిపాలిటీ నుండి చదలవాడ శివరామకృష్ణ అనువారు పెనుమూడి గ్రామం నుండి గుడ్డికాయలంక అక్విడ్ వరకు గల మురుగు కాలవ వ్యర్థాలతో నిండి ఉన్నదని కావున సదరు మురుగు కాలవ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 7. నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామకాపరస్తులైన గొ డుకు రాంబాబు అనువారు తనకు గల భూమిని ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 8. రేపల్లె మున్సిపాలిటీ నుండి కోట వీర వెంకట కృష్ణ హనుమంతరావు గుప్త అనువారు తనకు గల పాన్ బ్రోకర్స్ లైసెన్స్ రెన్యువల్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 9. రేపల్లె మండలం నల్లూరి నార్త్ గ్రామ కాపరిస్తులైన కేసు కృష్ణ అనువారు మత్స్యశాఖ అభివృద్ధి వారు మరియు తనపై ఫిర్యాదు చేసినటువంటి అభ్యర్థులతో కలిసిపోయి తనమీద తప్పుడు నివేదికలు ఇచ్చి ఉన్నారని కావున సదర నివేదికలను పరిశీలించి మత్స్యశాఖ అభివృద్ధి అధికారి వారిని పై తగు చర్యలు తీసుకోన వలసిందిగా కోరుతూ ఒక అర్జీ 10. రేపల్లె మున్సిపాలిటీ నుండి రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం వారు వృద్ధాప్య ల కొరకు ట్రిబ్యునల్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 11. నిజాంపట్నం మండలం తాళ్లతిప్ప గ్రామం నుండి సామాజికవేత్త డివిఆర్ అనువారు రేపల్లెలో గల నెహ్రూ బొమ్మ దగ్గర నుండి రైల్వే స్టేషన్ వైపుగా ఉన్న ట్రాఫిక్ సమస్యను తీర్చవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 12. రేపల్లె మున్సిపాలిటీ నుండి దామెర్ల శ్రీనివాసరావు వారు తన స్థలములో అక్రమ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని ఇంటి నిర్మాణము చేయుచున్న వారిపై తగు చర్యలు తీసుకొన వలసిందిగా కోరుతూ ఒక అర్జీ మరియు తాను డీజీపీ , బాపట్ల గారికి ఇచ్చిన అర్జీని పరిశీలించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ13. ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక బాపట్ల జిల్లా జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు నిర్వహించుచున్న అద్దేపల్లి రాఘవులు అని వారు నగరం మండలం సజ్జవారిపాలెం లో జరుగుతున్న ఎస్సీ కేటగిరి క్యాస్ట్ వెరిఫికేషన్ ను నియమ నిబంధన ప్రకారం చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ మొత్తం 13 అర్జీలు వచ్చినవి...

## కార్మిక హక్కుల రక్షణకై పోరాడుదాం....
## కొత్త లేబర్ చట్టాల రద్దుకై ఉద్యమిద్దాం....

పాత పనివేళలను ఎన్టిపిసి యాజమాన్యం కొనసాగించాలి....

టియుసిఐ తెలంగాణ రాష్ట్ర నాయకులు తోకల రమేష్....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 20. నాడు గోదావరిఖని కార్యాలయంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యుసిఐ పెద్దపెల్లి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టి యుసిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ హాజరై మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న హక్కులపై దాడిని కొనసాగిస్తున్నది. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి, నిర్బంధంగా అమలకు పూనుకుంటున్నది. కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా కార్మిక చట్టాలను రూపొందించి, కార్మిక వర్గాన్ని బానిసలుగా తయారు చేసేందుకు కుటీల ప్రయత్నాలను కొనసాగిస్తున్నది. ఈ విధానాలను కార్మిక వర్గం ప్రకటించకపోతే పెను ప్రమాదం తప్పదు. కార్మిక వర్గం ఐక్యంగా లేబర్ చట్టాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉన్నది.ఎన్టిపిసి యాజమాన్యం దొడ్డి దారిన నూతన కార్మిక చట్టాలను అమలు చేసేందుకు తెగ ఉత్సాహాన్ని చూపుతున్నది. కార్మికుల పని వేళలను మార్చాలని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చింది. ఇది కార్మిక వర్గ హక్కులపై దాడిగానే చూడాలి, 8 గంటల పని విధానాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగా పని వేళలు మార్చి, 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టే కుట్రలో భాగంగా ఎన్టిపిసి యాజమాన్యం నోటీసులు ఇచ్చింది. వెంటనే కాంట్రాక్టర్లకు ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పాత పనివేళలో యధావిడిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం, లేనట్లయితే ప్రతిఘటన తప్పదని తెలియజేస్తున్నాం. ఇంకా ఈ సమావేశంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ పెద్దపెల్లి జిల్లా నాయకులు ఆడెపు శంకర్, గూడూరి వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య, మారుతి రాములు, కలవల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 21 నుంచి
## కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు అప్లికేషన్లు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్ ):కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం.జనవరి 21 నుంచి జరిగే గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేషన్లు స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించిన సీఎస్ శాంతి కుమార అప్లికేషన్లకు సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ విడుదలగ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకర ఒకే కుటుంబం నుంచి వేరే పడ్డున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లుకుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్ లో స్పష్టం చేసిన సీఎస్...

## చేవెళ్ల ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన ఊరెళ్ళా మాజీ సర్పంచ్ మహమ్మద్ జహంగీర్ ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: చేవెళ్ల (జనం రిపోర్టర్ ): చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ళా మరియు దామరగిద్ద మాజీ సర్పంచులు అయినటువంటి మహమ్మద్ జహంగీర్,మల్లి పెద్ద వెంకటేశంలు ఆదివారం నాడు ఉదయం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత గ్రామమైన చించల్పేట్ గ్రామం అయినటువంటి ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత గ్రామం అయినటువంటి చించల్పేట్ వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శుభ సందర్భంగా వారు మాట్లాడుతూసంక్రాంతి పండుగ శుభ సందర్భంగా చేవెళ్లే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మకర సంక్రాంతి పండగ శుభ సందర్భంగా మీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని కాంగ్రెస్



కార్యకర్తలు అభిమానులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్రామములో మకర సంక్రాంతి పండగకు నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంక్రాంతి పండుగకు ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆదేశాల మేరకు చేవెళ్ల నియోజకవర్గంలో లోని చేవెళ్ల, మొయినాబాద్,షాబాద్, శంకర్పల్లి, నవాబ్పేట్ మండల పరిధిలో వివిధ గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో హాయిగా ఉండాలని ఎలాంటి గొడవలు ఇబ్బందులు కలగకుండా ఉన్నట్లయితే వాటిని సదురుకొని అందరూ హాయిగా ఉండాలని ఒకవేళ సమస్యలు తీరని ఎడల ఉన్నట్లయితే వాటిని వెంటనే తమకు సమాచారం ఆయన అన్నారు. ఒకవేళ సమస్యలు గొడవలు తీరని ఎడల వాటిని పరిష్కారం చేసే విధంగా మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించి గొడవల సమస్యలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేసే విధంగా చూడాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. చేవెళ్ల నియోజకవర్గం లోని ప్రజలందరూ సంక్రాంతి పండుగను మంచిగా జరుపుకున్నందున చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ళ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,మహమ్మద్ జహంగీర్. దామరగిద్ద గ్రామానికి చెందిన మల్లీ పెద్ది వెంకటేశం గుప్త వారు ఇద్దరు కలిసి ఆదివారం ఉదయం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత గ్రామం అయినటువంటి చించల్ పేట గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే కు తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు అభినందనలతో సంక్రాంతి పండుగకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శుభ సందర్భంగా నెక్స్ట్ వచ్చే పండుగలకు ఇదే విధమైన బంధ భక్తులను నిర్వహించి చేవెళ్ల నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలోని ప్రజలందరూ హాయిగా ఉండి వచ్చే పండుగలను శుభ సందర్భంగా జరుపుకునే విధంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆదేశాలను జారీ చేయాలని ఊరెళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ మహమ్మద్ జహంగీర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం



## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

వరంగల్ (జనం రిపోర్టర్ ): హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి రైతుల రుణామాఫీ, రైతు భరోసా, పలు అంశాలపై చర్చించి నర్సంపేట నియోజకవర్గం రైతులకి అండగా నిలవాలని, రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. నర్సంపేట లోని 6 మండలాలకు సంబంధించిన విషయాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తీసుకు వెళ్లడం జరిగింది.

## కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు ప్రారంభించిన సీపీ.....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 20. తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై, కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు రామగుండం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సోమవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐజీ పోలీస్



అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గోనాల్సి వుంటుందని, క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో అనేది ముఖ్యమని, క్రీడల ద్వారా మీ శారీరక ధారుడ్యం





పెరగడంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాలేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని, అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్, పీజికల్ డైరెక్టర్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, జోన్ పరిధిలోని లాంగ్ టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా పోలీస్ విభాగానికి నూతనోత్తేజం నూతనంగా భాద్యతలు స్వీకరించిన గుంటూరు సౌత్ ,వెస్ట్ డీఎస్పీలు.




గుంటూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ ఐపిఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించిన నూతన డిఎస్పీలు.వీరిరువురు 2022 డిఎస్పీ బ్యాచ్ నకు చెందిన వారు.సాధారణ బదిలీల్లో భాగంగా గుంటూరు జిల్లాకు బదిలీ అయినారు..అరవింద్ గారు, విద్యాభ్యాసం చేసినారు.ఇప్పటివరకు గ్రే హౌండ్స్ నందు ప్రొబేషనరీ డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ గుంటూరు వెస్ట్ డిఎస్పీగా నియమితులైనారు.%+%.భానోదయ గారు . పొలిటికల్ సైన్స్ విద్యాభ్యాసం చేసినారు.ఇంతకముందు




రాజమండ్రి ఈస్ట్ జోన్ నందు ప్రొబేషనరీ డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ గుంటూరు సౌత్ డిఎస్పీగా నియమితులైనారు.శ్రీ ఎస్పీ గారు ఇరువురు డిఎస్పీలకు అభినందనలు తెలిపి, మానవతా దృక్పథంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలని, విధి నిర్వహణలో కఠినంగా ఉండాలని, పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు.

## చించల్ పేట్ గ్రామంలో అంగరంగ వైభవంగా "ఊరడమ్మ" జాతర మహోత్సవం..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్ ):నవాబ్ పేట్ మండలం ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత గ్రామం అయినటువంటిచించల్ పేట్ గ్రామంలో జరిగిన ఊరడమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు సోమవారం నాడు గడప గడప నుండి బోనాలు



తయారుచేసి గ్రామం నుండి నాలుగు మూలల ప్రతి ఇంటి నుండి బోనం తయారుచేసి ఊరడమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ ఉరడమ్మ బోనాల పండుగ సుఖ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు అంగరంగ వైభవంగా గ్రామం నాలుగు మూలల చుట్టూ డీజే లు మైకులు నిర్వహించి డప్పుల దరువుతో బోనాలను తయారుచేసి అమ్మవారికి సమర్పించారు ఓరణమ్మ తల్లి ఊరును కాశి ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఊరమ్మ తల్లి ఆశీర్వాదాలు గ్రామ సునంద మొక్కులు తీర్చుకునేందుకు బోనాలను సమర్పించారు. ప్రతి ఇంటి నుండి బంధువులను ఆత్మీయులను గ్రామంలోకి రప్పించుకొని వర్ణమం పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యబోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి, గ్రామ దేవతకు నైవేద్యాలు సమర్పించిన మహిళలు..ఎమ్మెల్యే తో పాటు గ్రామంలోని ప్రతి ఒక్కరూ కులమతాలు లేకుండా గ్రామస్తులంతా ఏకతాటిపై ఉండి ఉరడమ్మ జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా చింతల్ పేట గ్రామ ప్రజలందరూ సోమవారం మంగళవారం రెండు రోజులు గ్రామంలో ప్రతి ఒక్కరు ఉండి ఈ యొక్క ఊరడం జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఈ బోనాల పండుగ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ యొక్క ఊరడమ్మ ఉత్సవాలలో పాల్గొన్న వారుప్రజాప్రతినిధులు, భక్తులు మరియు గ్రామస్తులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## గడుఓకుర్తిలో పశు వైద్య శిబిరం

రాజవొమ్మంగి (జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి



మండలం గడుఓకుర్తి పంచాయతీ గడుఓకుర్తి గ్రామంలో రాజవొమ్మంగి పశు వైద్య అధికారి డాక్టర్ తరుణ్ ఆదేశాల మేరకు సచివాలయం వెటర్నరీ సిబ్బంది సోమవారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు ఈకార్యక్రమంలో 56 కుటుంబాలకు చెందిన రైతులు పాల్గొన్నారు 69 తల్ల జాతి పశువులకు 28 నల్ల జాతి గొర్రెలు మేకలకు 85 డెవర్మింగ్ (నట్టాల నివారణ మందులు )కోళ్ళు మందులు (హాస్టాసైకిలిన్ పౌడర్ )ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో లక్ష్మణరావు,చప్పా వీరబాబు, సుబ్బరాజు,రమణ,చిన్నియ్య,వెంకటేష్,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మేడా విజయ శేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




నందలూరు,(జనం రిపోర్టర్ ):తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను రాజంపేట నియోజకవర్గంలోని ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు.మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లెలోని ఆర్ అండ్ బి బంగ్లా ఎదురుగా సోమవారం నాడు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎన్డీఏ కూటమి నాయకులు బాబును ఘనంగా శాలువలతో సత్కరించారు. రాబోయే కాలానికి కాబోయే యువ నాయకుడు అని పలువురు కొని ఆడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మేడా విజయ శేఖర్ రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. గ్రూపు రాజకీయాల పక్కన పెట్టి అందరూ ఏకతాటిపై నడవాలని పిలుపునిచ్చారు. మేడా బాబు మరిన్ని పుట్టినరోజులు పెద్ద ఎత్తున జరుపుకోవాలని పలువురు ఆశీర్వదించారు. ఈ పుట్టినరోజు వేడుకల సందర్భంగా మండలంలోని టంగుటూరు, కోనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, గ్రామస్తులకు అతిథి విందు ను అందించారు.విద్యార్థులకు శేఖర్ రెడ్డి సతీమణి స్వయంగా వడ్డించారు. ఇందులో బాబు చిన్ననాటి స్నేహితులు, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విందు ను స్వీకరించి బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లేబాక సర్పంచ్ నరసయ్య, పెంచలయ్య,



మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, నీటి సంఘం అధ్యక్షులు శంకర్రాజు, శ్రీనివాసులుపల్లె నాగయ్య, బిద్రి రెడ్డి, కానకుర్తి వెంకటయ్య, కుర్ర మణి యాదవ్, మెహర్ ఖాన్, వేణుగోపాల్, పవన్ కళ్యాణ్, అక్కి వెంకటరమణ, శివ నరసింహులు, తుమ్మల శివకుమార్ ,ధనుంజయ నాయుడు,సుబ్బరాయుడు, కిరణ్, అల్తాఫ్, అఫ్జల్, దాదా పీర్ ,మున్న వేణుగోపాల్ రెడ్డి, హెచ్ డి ప్రసాద్, వేణు, శ్రీనివాసులు, బిద్రి, ఈశ్వరయ్య, నాగరాజు, పసుపులేటి సుబ్రహ్మణ్యం, పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## సూర్యాపేట జిల్లాలో
## గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం..

పరిస్థితి విషమం రాష్ట్రంలోని గురుకులాల్లో విద్యార్థుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థుల ప్రాణాలు పిట్టల్లా రాలిపోతున్నాయి. సూర్యాపేట జిల్లాలో గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం.. పరిస్థితి విషమంసూర్యాపేట : రాష్ట్రంలోని గురుకులాల్లో విద్యార్థుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థుల ప్రాణాలు పిట్టల్లా రాలిపోతున్నాయి. తాజాగా సూర్యాపేట జిల్లా మద్దిరాలలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ బాలికల విద్యాలయంలో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. 9 వతరగతి చదువుతున్న విద్యార్థిని వల్లపు హర్షిత హాస్టల్ గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది.గమనించిన ఉపాధ్యాయులు హర్షితను సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు తరలించారు.పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కోర్టు తీర్పు పట్ల సంతృప్తి చెందలేదు..



సంజయ్‌కు జైలు శిక్షపై మమతా బెనర్జీ స్పందన దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కు సీబీఐ కోర్టు జీవిత ఖైదు విధించింది. సీఎం మమతా బెనర్జీ దీనిపై స్పందించారు. సంజయ్ రాయ్‌కు కోర్టు విధించిన శిక్ష పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు పట్ల సంతృప్తి చెందలేదు.. సంజయ్‌కు జైలు శిక్షపై మమతా బెనర్జీ స్పందనకోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ హత్యాచారం కేసులో ( %=+ ఖుతీ తీుజూవ-ఎబతీసవతీ ఝంవ%) దోషి సంజయ్ రాయ్‌కు సీబీఐ కోర్టు జీవిత ఖైదు విధించింది. సీఎం మమతా బెనర్జీ దీనిపై స్పందించారు. సంజయ్ రాయ్‌కు కోర్టు విధించిన శిక్ష పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో ఆమె మాట్లాడారు. 'నేను సంతృప్తి చెందలేదు. మనమంతా మరణశిక్షను డిమాండ్ చేశాం. కానీ కోర్టు మరణించే వరకు జీవిత ఖైదు విధించింది' అని అన్నారు.కాగా, గత ఏడాది ఆగస్ట్ 9న ఆర్జీ కర్ ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారం కేసు దర్యాప్తును కోల్‌కతా పోలీసుల నుంచి బలవంతంగా తీసుకున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు. ఒకవేళ కోల్‌కతా పోలీసులు ఈ కేసు దర్యాప్తును కొనసాగించి ఉంటే నిందితుడికి మరణశిక్ష నిర్ధారించేవారని అన్నారు.మరోవైపు సీబీఐ దర్యాప్తును మమతా బెనర్జీ ప్రశ్నించారు. 'వారు (సీబీఐ) దర్యాప్తు ఎలా నిర్వహించారో మాకు తెలియదు. రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేసిన ఇలాంటి అనేక కేసుల్లో మరణశిక్ష విధించారు. ఈ శిక్ష పట్ల నేను సంతృప్తి చెందలేదు. మరణశిక్షను డిమాండ్ చేస్తున్నాం. మాకు న్యాయం కావాలి' అని అన్నారు.

## మెరికాలో హైదరాబాద్ యువకుడిపై కాల్పులు



అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై కాల్పులు హైదరాబాద్ : అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో చైతన్యపురికి చెందిన రవితేజ మృతి చెందాడు. అతని మరణ వార్త విని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మాస్టర్స్ చదివేందుకు 2022లో రవితేజ అమెరికా వెళ్లినట్లు సమాచారం.

## ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటులో కోత..
## ఏడు శాతానికే పరిమితం అంటున్న మూడీ'స్..!




ప్రముఖ రేటింగ్ సంస్థ మూడీ'స్ ( భారత్ వృద్ధిరేటు అంచనాలను తగ్గించేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో వృద్ధిరేటు ఏడు శాతమేనని తేల్చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటులో కోత.. ఏడు శాతానికే పరిమితం అంటున్న మూడీ'స్..!ప్రముఖ రేటింగ్ సంస్థ మూడీ'స్ (%వీశీసఎ%'%ం%) భారత్ వృద్ధిరేటు అంచనాలను తగ్గించేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో వృద్ధిరేటు ఏడు శాతమేనని తేల్చేసింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) వృద్ధిరేటు 8.2శాతంతో పోలిస్తే తగ్గుముఖం పడుతుందని వ్యాఖ్యానించింది. జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక ధోరణుల నేపథ్యంలో వృద్ధిరేటు అంచనాలు తగ్గిస్తున్నట్లు మూడీ'స్ పేర్కొంది. అలాగే, దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు కొనసాగుతుందని వెల్లడించింది. 2023-24తో పోలిస్తే తలసరి ఆదాయం 10,233 డాలర్లతో 11 శాతం పెరిగింది.ఇంతకు ముందు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) సైతం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వృద్ధి రేటు 7 నుంచి 6.4 శాతానికి పరిమితం అవుతుందని అంచనా వేసిన సంగతి తెలిసిందే. 2023-24లో జీడీపీ 8.2 శాతంగా నిలిచింది. అంటే గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది వృద్ధిరేటు గణనీయంగా పతనమైంది.గత డిసెంబర్‌లో ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) సైతం భారత్ వృద్ధిరేట్ అంచనాలను సవరించింది. 2023-24లో భారత్ వృద్ధిరేటు 6.5 శాతమేనని ఏడీబీ పేర్కొంది. పారిశ్రామిక వృద్ధి బలహీనం, ప్రభుత్వ వ్యయం తగ్గింపు దీనికి కారణం అని వెల్లడించింది. ఇండ్ల డిమాండ్‌పై కఠిన ద్రవ్య పరపతి విధానంతో 2025-26లో జీడీపీ 7.2 నుంచి ఏడు శాతానికి పరిమితం అవుతుందని తెలిపింది.

## లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..
## సెనెక్స్ 454 పాయింట్లు జంప్



దేశీయ స్టాక్ మార్కెట్లు (సోమవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాలపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 76,978.53 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ప్రారంభంలోనే సెన్సెక్స్ 300 పాయింట్లకుపైగా పెరిగింది. చివరి వరకు అదే ఊపును కొనసాగించాయి. లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు.. సెనెక్స్ 454 పాయింట్లు జంప్‌దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 76,978.53 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ప్రారంభంలోనే సెన్సెక్స్ 300 పాయింట్లకుపైగా పెరిగింది. చివరి వరకు అదే ఊపును కొనసాగించాయి. ఇంట్రాడేలో 76,584.84 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 77,318.94 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 454.11 పాయింట్ల లాభంతో.. 77,073.44 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 141.55 పెరిగి.. 23,344.75 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2,399 షేర్లు లాభపడ్డాయి.మరో 1,492 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, విప్రో, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ లాభపడ్డాయి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. ఆటో, ఎఫ్‌ఎంసీజీ మినహా ఇతర అన్ని సూచీలు బ్యాంక్, మీడియా, మెటల్, క్యాపిటల్ గూడ్స్, పీఎస్‌యూ, టెలికాం, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి రెండుశాతం వరకు పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.66 శాతం పెరిగింది. స్మాల్ క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం పైకి కదిలింది.

## కుమారుడు ఆత్మహత్య.. తట్టుకోలేక గుండెపోటుతో తల్లి మృతి

ఉద్యోగం రాలేదన్న మనస్తాపంతో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలిసి అతడి తల్లి గుండెపోటుతో మరణించింది. తల్లి, కుమారుడు మరణించిన సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుమారుడు ఆత్మహత్య.. తట్టుకోలేక గుండెపోటుతో తల్లి మృతిభోపాల్: ఉద్యోగం రాలేదన్న మనస్తాపంతో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలిసి అతడి తల్లి గుండెపోటుతో మరణించింది. తల్లి, కుమారుడు మరణించిన సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. (%ూశీఅ ాబఱఅఎఱఅవ, వీశ్రీష్ట్రవతీ ఱఅవం ాఖీ ఎఖుతీ-ౌఖఎఎ%) మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈ సంఘటన జరిగింది. 33 ఏళ్ల మనీష్ రాజ్‌పుత్ ప్రభుత్వ ఉద్యోగాల కోసం చాలా పరీక్షలు రాశాడు. ఏ ఉద్యోగం రాకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందాడు. ఈ నేపథ్యంలో జనవరి 18న శనివారం రాత్రి వేళ ఇంట్లో విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు మనీష్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు.కాగా, మనీష్ చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. అయితే కుమారుడి మరణవార్త తెలిసి అతడి తల్లి రాధా గుండెపోటుతో కుప్పకూలి చనిపోయింది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబంలో విషాదం నెలకొన్నది. రాధా పెద్ద కుమారుడు అనిల్ ఈ విషయాన్ని పోలీసులకు తెలిపాడు. దీంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ సమావేశం..!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):11 అంశాలతో కూడిన ఏజెండాను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన కౌన్సిల్ సభ్యులు..తెలంగాణ శాసన సభాపతి మరియు వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని, ఎన్నికలలో ఇచ్చిన హామీ




ప్రకారం వికారాబాద్ పట్టణ అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం గౌరవ స్పీకర్ ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి కొత్తగా రూ.60 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్గాఅన్నారు. ఈరోజు చైర్ పర్సన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ హాల్లో చివరి సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 11 అంశాలతో కూడిన ఏజెండాను కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. అందుకు చైర్ పర్సన్ కౌన్సిల్ సభ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిల్ సమావేశం అనంతరం చైర్ పర్సన్ తన చాంబర్లో మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ శాసన సభాపతి మరియు వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్కి సహకారంతో వికారాబాద్ మున్సిపల్ ను మరింత అభివృద్ధి చేయడంలో భాగంగా రూ.60 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. వాటి శిలాఫలకాలను స్పీకర్ చేతుల మీదనే త్వరలోనే వేయడం జరుగుతుందని అన్నారు. అలాగే వికారాబాద్ పట్టణ అభివృద్ధి కోసం రూ.10 కోట్ల ఎస్ డి ఎఫ్ నిధులు కూడా త్వరలోనే మంజూరు కానున్నాయని చైర్ పర్సన్ వెల్లడించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం
## నేటి నుండి గ్రామాల్లో గ్రామ సభలు....
## అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 20. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలోని అంతర్గం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్ 21న. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని అంతర్గాం తాసిల్దార్ తుమ్ రవీందర్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి నుండి నిర్వహించనున్న గ్రామ సభల్లో ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వీటికి సంబంధించి అర్హులైన లబ్ధిదారుల అర్హులైన ప్రతి ఒక్కరిని ఎంపిక చేయడం జరుగుతుందని, అలాగే ఎవరివైనా రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇంద్రమ్మ గృహాలు, రేషన్ కార్డులు, వాటి కోసం దరఖాస్తు చేసుకొని లిస్టులో ఎవరివైనా పేర్లు రాకపోతే మళ్లీ వారు దరఖాస్తు పెట్టుకోవచ్చునని, దీనికోసం ప్రజలు ఎవరు కూడా దిగులు చెందవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్, అంతర్గా మండల ప్రజాపరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్, మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్, అంతర్గా మండల ప్రజా పరిషత్ సూపరెంట్ కర్ణాకర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## .పట్నంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి..



.రేపల్లె (జనం రిపోర్టర్ ): పట్నంలోని రాజ్యలక్ష్మి థియేటర్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ప్రతిరోజు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండి వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పట్నానికి చెందిన సామాజిక కార్యకర్త దండుప్రోలు వెంకటేశ్వరరావు, డివిఆర్) అన్నారు.. ఈ సందర్భంగా సోమవారం రేపల్లె ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యలక్ష్మి సినిమా హాల్ నుండి మున్సిపల్ ఆఫీసు వరకు ఇరుకు రోడ్డు అవటం వలన నాలుగు రోడ్ల జంక్షన్ కారణంగా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నదని ఆయన పేర్కొన్నారు . సమస్యను కొంతవరకు నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వైపుగా బస్టాండు ముందు రోడ్డుకు.. కలిపే విధంగా రోడ్డు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన పేర్కొన్నారు.. రైల్వే స్టేషన్ వద్ద రైల్వే గేట్ ను కూడా ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్య కొంతవరకు తగ్గుతుంది అన్నారు.. రేపల్లెకు ట్రాఫిక్ శాశ్వత పరిష్కారం జరగాలంటే పెనుమూడి నుండి అరవపల్లి ఉప్పుడి మీదుగా గుడ్డి కాయలంక అక్కి లేరు వరకు రోడ్డు ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్యకు కొంత సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు... అదేవిధంగా రేపల్లె నుండి పెనుమూడి రోడ్డులో ఆటోనగర్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు మచిలీపట్నం నుండి రేపల్లె మీదగా బాపట్ల రైల్వే మార్గం ఏర్పాటు చేస్తామని ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రార్థించాయని అందుకు అనుగుణంగా కృష్ణా నదిపై రైల్వే బ్రిడ్జి ఏర్పాటు చేసి బ్రిడ్జికి గేట్లు ఏర్పాటు చేసినట్లయితే అటు కృష్ణా జిల్లాకు ఇది బాపట్ల జిల్లాకు నీటి సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని అంతేకాకుండా భూగర్భ జలాలు పెరుగుతాయని దీని ద్వారా నీటిసమస్య పరిష్కారం అవుతుందని అన్నారు....



## ప్రభుత్వం అందిస్తున్న
## సబ్సిడీ రుణాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలి...




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 20. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకొని, మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలబడేందుకు ప్రయత్నం చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం స్వశక్తి మహిళలు ఏర్పాటు చేసుకున్న మొబైల్ ఫుడ్ కోర్ట్ ను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి, సోమవారం సాయంత్రం రామగుండం నగర పాలక సంస్థ





కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలుగా మహిళలు ఎదగడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ , జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న సహకారాన్ని, సద్వినియోగం చేసుకొని రామగుండం స్వశక్తి మహిళలు క్యాంటీన్లు , ఇతరత్రా స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ.. మెప్మా సహకారంతో రుణాలు పొంది స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకొని,స్వశక్తి మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మొబైల్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన 22వ. డివిజన్ క్రషర్ నగర్ కు చెందిన సిరి చందన మహిళా పొదుపు సంఘం ( కల్ప వృక్షం మహిళా సమాఖ్య ) సభ్యురాళ్లను అభిన%శీ%దించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్ , శంకర్ నాయక్ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, నగర పాలక సంస్థ ఇ.ఇ రామన్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పిలు , సిరి చందన మహిళా పొదుపు సంఘం సభ్యురాళ్ళు లావణ్య , సంధ్యా రాణి , పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎం రాములు పై
## దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (జనం రిపోర్టర్ ):డిసెంబర్ 21న డిసెంబర్ జెడ్ పి హెచ్ ఎస్ తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు కే రాములపై అయ్యప్ప అయ్యప్ప ముసుగులో దాడి చేసిన మూకలను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ కో చైర్మన్ టిఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో నవాబ్ పేట మండలంలోని మరియు పిఎస్ మీనాపల్లి కాలంలో నీ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 21న జెడ్ పి హెచ్ ఎస్ తుక్కుగూడ రంగారెడ్డి జిల్లా ప్రధానోపాధ్యాయులు కే రాములు పై పాఠశాలలోకి దౌర్జన్యంగా ప్రవేశించి ప్రధానోపాధ్యాయులపై దాడి చేసిన అయ్యప్ప ముసుగులో ఉన్న మూకలను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం తో ఈరోజు మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి దాడిలో పాల్గొన్న మూకలందరినీ అరెస్టు చేసి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనిచో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉద్రుక్తం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం ఎస్ బాలేశ్వరరావు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, గోవిందమ్మ, వెంకటయ్య,మాణిక్,ప్రభు, మల్లేశం, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థి లక్ష రూపాయలు చెక్కు అందజేత




వేటపాలెం (జనం రిపోర్టర్ ): మండల పరిధిలోని బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలలో 1998-1999 పూర్వ విద్యార్థి భూసం సాంబశివరావు (యూ ఎస్ ఏ ) సోమవారం తన తండ్రి భూసం వెంకట సుబ్బారావు చేతుల మీదుగా కళాశాల అభివృద్ధి కొరకు లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చల్లా వాసుదేవరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థి అయిన భూసం సాంబశివరావు తాను చదివిన కళాశాలను గుర్తుంచుకొని కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందించిన భూసం సాంబశివరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కోడూరి ఏకాంబేశ్వరరావు రిటైర్డ్ హెడ్మాస్టర్ పింజల ప్రసాదరావు, గొల్లపూడి రాధాకృష్ణ ట్రస్ట్ అధ్యక్షులు గొల్లలపూడి సీతారాం తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్



## పాక్ గడ్డపై పొట్టి మ్యాచ్

పాకిస్తాన్, వెస్టిండీస్ జట్ల మధ్య ముల్తాన్ వేదికగా నిన్న (జనవరి 19) ముగిసిన టెస్ట్ మ్యాచ్ రికార్డుపుటల్లోకెక్కింది. ఈ మ్యాచ్ పాకిస్తాన్ గడ్డపై అత్యంత పొట్టి మ్యాచ్‌గా (బంతుల పరంగా) రికార్డు నెలకొల్పింది. ఈ మ్యాచ్ కేవలం 1064 బంతుల్లోనే ముగిసింది. పాకిస్తాన్ గడ్డపై అతి త్వరగా (బంతుల పరంగా) ముగిసిన టెస్ట్ మ్యాచ్ ఇదే. ఓవరాల్‌గా టెస్ట్ క్రికెట్‌లో బంతుల పరంగా అతి త్వరగా ముగిసిన టెస్ట్ మ్యాచ్‌గా భారత్ వర్సెస్ సౌతాఫ్రికా టెస్ట్ మ్యాచ్ నిలిచింది. ఈ మ్యాచ్ 2023-24లో సౌతాఫ్రికాలోని కేప్‌టౌన్ వేదికగా జరిగింది. ఈ మ్యాచ్ కేవలం 642 బంతుల్లోనే ముగిసింది. ఈ మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. బంతుల పరంగా అతి వేగంగా ముగిసిన టెస్ట్ మ్యాచ్‌ల జాబితాలో తాజాగా ముగిసిన పాకిస్తాన్, వెస్టిండీస్ మ్యాచ్ 10వ స్థానంలో నిలిచింది.

**పాకిస్తాన్ గడ్డపై బంతుల పరంగా అతి పొట్టి టెస్ట్ మ్యాచ్‌లు..**

2025- పాకిస్తాన్ వర్సెస్ వెస్టిండీస్, ముల్తాన్ (1064 బంతుల్లో ముగిసింది),1990- పాకిస్తాన్ వర్సెస్ వెస్టిండీస్, ఫైసలాబాద్ (1080 బంతుల్లో),1986- పాకిస్తాన్ వర్సెస్ వెస్టిండీస్, లాహోర్ (1136),2001- పాకిస్తాన్ వర్సెస్ బంగ్లాదేశ్, ముల్తాన్ (1183),2024- పాకిస్తాన్ వర్సెస్ ఇంగ్లండ్, రావల్పిండి (1233)

**బంతుల పరంగా అతి వేగంగా ముగిసిన టెస్ట్ మ్యాచ్‌లు..**

624- భారత్ వర్సెస్ సౌతాఫ్రికా (2023,24, కేప్‌టౌన్) ,656- సౌతాఫ్రికా వర్సెస్ ఆస్ట్రేలియా (1931-32, మెల్‌బోర్న్),672- వెస్టిండీస్ వర్సెస్ ఇంగ్లండ్ (1934-35, బ్రిడ్జ్‌టౌన్),788- ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా (1888, మాంచెస్టర్),842- భారత్ వర్సెస్ ఇంగ్లండ్ (2020-21, అహ్మదాబాద్),872- న్యూజిలాండ్ వర్సెస్ ఆస్ట్రేలియా (1945-46, వెల్లింగ్టన్)893- పాకిస్తాన్ వర్సెస్ ఆస్ట్రేలియా (2002-03, షార్జా),920- శ్రీలంక వర్సెస్ ఆస్ట్రేలియా (2022, గాలే),1011- జింబాబ్వే వర్సెస్ న్యూజిలాండ్ (2005, హరారే),1064- పాకిస్తాన్ వర్సెస్ వెస్టిండీస్ (2025, ముల్తాన్)జె,1069- బంగ్లాదేశ్ వర్సెస్ న్యూజిలాండ్ (2023-24, మీర్‌పూర్),1423- ఐర్లాండ్ వర్సెస్ జింబాబ్వే (2024, బెల్‌ఫాస్ట్)

కాగా, ముల్తాన్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో పాకిస్తాన్ 127 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ కేవలం మూడు రోజుల్లోనే ముగిసింది. ఈ మ్యాచ్‌లో పాక్ స్పిన్ త్రయం సాజిద్ ఖాన్ (9 వికెట్లు), నౌమన్ అలీ (6 వికెట్లు), అబ్రార్ అహ్మద్ (5 వికెట్లు) 20 వికెట్లు పడగొట్టింది. వెస్టిండీస్ రెండు ఇన్నింగ్స్‌ల్లో 137, 123 పరుగులకే పరిమితమైంది. తొలి ఇన్నింగ్స్‌లో 230 పరుగులకు ఆలౌటైన పాక్.. సెకెండ్ ఇన్నింగ్స్‌లో 157 పరుగులే చేయగలిగింది. ఈ మ్యాచ్‌లో విండీస్ స్పిన్నర్ జోమెల్ వారికన్ 10 వికెట్లు తీశాడు.

## పొట్టి ప్రపంచకప్‌లో పెను సంచలనం..
## న్యూజిలాండ్‌కు షాకిచ్చిన పసికూన

మహిళల అండర్-19 టీ20 వరల్డ్‌కప్-2025లో పెను సంచలనం నమోదైంది. పసికూన నైజీరియా పటిష్టమైన న్యూజిలాండ్‌కు షాకిచ్చింది. ఇవాళ (జనవరి 20) జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లో నైజీరియా న్యూజిలాండ్‌పై 2 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. మహిళల అండర్ 19 టీ20 వరల్డ్‌కప్‌లో నైజీరియాకు ఇదే తొలి గెలుపు. మరోవైపు న్యూజిలాండ్ సీనియర్ మహిళల జట్టు ప్రస్తుత టీ20 వరల్డ్ ఛాంపియన్‌గా ఉంది. ఈ జట్టు గతేడాది పొట్టి ప్రపంచకప్‌ను సాధించింది. మ్యాచ్ విషయానికొస్తే.. గ్రూప్-సిలో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో చాలా తక్కువ స్కోర్లు నమోదయ్యాయి. వెట్ ఔట్ ఫీల్డ్ కారణంగా ఈ మ్యాచ్‌ను 13 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన నైజీరియా 13 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 65 పరుగులు మాత్రమే చేయగలిగింది. నైజీరియా తరఫున కెప్టెన్ లక్కీ పెటీ (22 బంతుల్లో 18బీ ఫోర్, సిక్స్), మిడిలార్డర్ బ్యాటర్ లిల్లియన్ ఉడే (25 బంతుల్లో 19బీ ఫోర్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. ఎనిమిదో నంబర్ బ్యాటర్ ఒమోసిగో ఎగువాకున్ (4 బంతుల్లో 9 నాటౌట్‌బీ 2 ఫోర్లు) ఓ మోస్తరుగా రాణించింది. నైజీరియా ఇన్నింగ్స్ మొత్తంలో 4 బౌండరీలు, ఓ సిక్సర్ మాత్రమే నమోదయ్యాయి. న్యూజిలాండ్ తరఫున బౌలింగ్ చేసిన ఆరుగురిలో ఐదుగురు తలో వికెట్ తీశారు. అనంతరం 66 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పసికూన నైజీరియా విజయవంతంగా కాపాడుకుంది. ఛేదనలో న్యూజిలాండ్ తొలి బంతికే వికెట్ కోల్పోయినా, ఆతర్వాత నిలదొక్కుకున్నట్లు కనిపించింది. ఆ జట్టుకు చెందిన ముగ్గరు మిడిలార్డర్ బ్యాటర్లు రెండంకెల స్కోర్లు చేశారు. అయితే స్వల్ప వ్యవధిలో ఈ ముగ్గురు ఔట్ కావడంతో న్యూజిలాండ్ కోలుకోలేకపోయింది. చివరి ఓవర్‌లో 9 పరుగులు అవసరం కాగా.. నైజీరియా బౌలర్ లిల్లియన్ ఉడే అద్భుతంగా బౌల్ చేసి కేవలం మూడు పరుగులు మాత్రమే ఇచ్చింది. దీంతో నైజీరియా సంచలన విజయం నమోదు చేసింది. బ్యాట్‌తో రాణించిన నైజీరియా కెప్టెన్ బంతితోనూ పర్వాలేదనిపించింది. దీంతో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు ఆమెకే దక్కింది. ఈ గెలుపుతో నైజీరియా గ్రూప్-సి అగ్రస్థానానికి చేరుకుంది. ఈ గ్రూప్‌లో నైజీరియాతో పాటు న్యూజిలాండ్, సౌతాఫ్రికా, సమోవా జట్లు ఉన్నాయి. కాగా, ప్రస్తుత ప్రపంచకప్‌లో భారత్ నిన్ననే బోణీ కొట్టింది. గ్రూప్-ఏలో భాగంగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేసి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్‌ను 44 పరుగులకే కుప్పకూల్చారు. అనంతరం భారత బ్యాటర్లు 4.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి 9 వికెట్ల తేడాతో గెలుపొందారు. ఈ టోర్నీలో భారత్ జనవరి 21న (మలేసియాతో) తమ తదుపరి మ్యాచ్ ఆడుతుంది. జనవరి 23న భారత్.. శ్రీలంకతో తమ చివరి గ్రూప్ స్టేజీ మ్యాచ్ ఆడుతుంది.



## ‘అతడి కథ ముగిసిపోయింది.. ఇకపై టీమిండియాలో చోటు ఉండదు’

చాంపియన్స్ ట్రోఫీ-2025(%×జజ జష్టుఎజూఅశీఅం ఎతీశీజూష్ట్రవ% 2025)కి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఎంపిక చేసిన జట్టుపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా(%ూఖుఎుంష్ట్ర జష్ట్రశీజూతీు%) స్పందించాడు. స్పిన్, పేస్ బౌలర్ల విషయంలో సెలక్టర్ల నిర్ణయాన్ని సమర్థించాడు. ఏళ్లకు ఏళ్లుగా జట్టుకు దూరంగా ఉన్నవారిని.. ఎంపిక చేయకపోవడమే ఉత్తమమని పేర్కొన్నాడు. లెగ్ స్పిన్నర్ యజువేంద్ర చహల్ అధ్యాయం ఇక్కడితో ముగిసిపోయిందన్న ఆకాశ్ చోప్రా.. ‘స్వింగ్ కింగ్ భువనేశ్వర్ కుమార్ ఖేల్ కూడా ఖతమైందని అభిప్రాయపడ్డాడు. కాగా 2017లో అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) చివరిసారిగా చాంపియన్స్ ట్రోఫీని నిర్వహించింది. నాడు ఫైనల్లో టీమిండియాను ఓడించి విజేతగా నిలిచిన పాకిస్తాన్(%×అఎఖు జం్ఖుఎఅర్ఖుఅ%).. తాజాగా నిర్వహించబోతున్న మెగా టోర్నీ ఆతిథ్య హక్కులు దక్కించుకుంది. అయితే, భద్రతా కారణాల వల్ల టీమిండియా మాత్రం తమ మ్యాచ్‌లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఆడనుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ శనివారం చాంపియన్స్ ట్రోఫీకి తమ జట్టును ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలో ఈ ఐసీసీ ఈవెంట్లో పాల్గొనే టీమ్‌లో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌తో పాటు.. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ చోటు దక్కించుకున్నారు. మరోవైపు.. పేస్ దళంలో నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు.. మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. ఈ నేపథ్యంలో యజువేంద్ర చహల్, భువనేశ్వర్ కుమార్‌లకు అన్యాయం జరిగిందంటూ వారి అభిమానులు సెలక్టర్ల తీరును తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో కామెంటేటర్ ఆకాశ్ చోప్రా స్పందిస్తూ.. “యుజీ చహల్ విషయం కాస్త ప్రత్యేకమైనదే. 2023 జనవరిలో అతడు చివరగా ఆడాడు. దాదాపు రెండేళ్లుగా జట్టుకు దూరంగా ఉన్నాడు. ఇక భువీ.. 10 మ్యాచ్‌లలో అతడి ప్రదర్శన చూసిన తర్వాత అతడిపై సెలక్టర్లు వేటు వేశారు. అయితే, యువీ గణాంకాలు చాలా మెరుగ్గా ఉన్నాయి. నిలకడగా వికెట్లు తీశాడు కూడా. కాకపోతే.. ఈ టోర్నీ రేసులో అతడు వెనుకబడిపోయాడు. ఇక్కడితో అతడి కథ పూర్తిగా ముగిసిపోయినట్లే. అతడి ఫైల్ క్లోజ్ అయిపోయింది. కానీ సెలక్టర్లు ఇలా ఎందుకు చేశారో అర్థం కావడం లేదు. నిజానికి రెండేళ్ల క్రితమే? అతడి పనైపోయింది. అందుకే సెలక్టర్లు బహుశా మళ్లీ జట్టులో చోటు ఇవ్వలేదు. ఒకవేళ అతడిని ఎంపిక చేసి ఉంటే.. అది తిరోగమనానికి సూచిక అయ్యేది. ఇక భువీ మూడేళ్ల క్రితం చివరగా టీమిండియా తరఫున బరిలోకి దిగాడు. అసలు వన్డే ఫార్మాట్‌లో చాలాకాలంగా జట్టులోనే లేడు. మరి అలాంటి ఆటగాడిని అకస్మాత్తుగా మెగా టోర్నీ కోసం పిలిపిస్తే.. ఇప్పుడు సెలక్టర్లను తిడుతున్న వారే.. అతడిని ఎంపిక చేసినా.. ఇదేం తీరు అని ప్రశ్నించేవారు” అని పేర్కొన్నాడు. ఏదేమైనా యుజీ, భువీలు ఇక భారత జట్టులో చోటు దక్కించుకోలేరని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు.



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నీకి భారత జట్టు

రోహిత్ శర్మ(కెప్టెన్), శుబ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా(ఫిట్‌నెస్ ఆధారంగా) మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), రవీంద్ర జడేజా.

ట్రావెలింగ్ రిజర్వ్స్: వరుణ్ చక్రవర్తి, ఆవేశ్ ఖాన్, నితీశ్ కుమార్ రెడ్డి.



## ‘ఓపెనర్‌గా జైస్వాల్ రావాలి..
## టీమిండియా భవిష్య కెప్టెన్‌గా అతడికే నా ఓటు’

టీమిండియా స్టార్ శుబ్‌మన్ గిల్‌ను ఉద్దేశించి పాకిస్తాన్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడిపై భారీ అంచనాలు పెట్టుకోవడం సరికాదని.. పాకిస్తాన్‌పై శతకం బాదినప్పుడు మాత్రమే గిల్ ప్రశంసలకు అర్హుడని పేర్కొన్నాడు. నిజానికి గిల్ కంటే.. యశస్వి జైస్వాల్ బ్యాటింగ్ టెక్నిక్ బాగుంటుందన్నాడు. అదే విధంగా.. భారత జట్టు భవిష్య కెప్టెన్ ఎవరైతే బెటర్ అన్న అంశం గురించి కూడా బసిత్ అలీ ఈ సందర్భంగా కామెంట్ చేశాడు. పాకిస్తాన్ వేదికగా ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నమెంట్ మొదలుకానున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా దుబాయ్ స్టేడియంలో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌తో రోహిత్ సేన ఫిబ్రవరి 20న తమ వేట మొదలుపెట్టనుంది. ఈ క్రమంలో.. ఈ ఐసీసీ వన్డే ఫార్మాట్ ఈవెంట్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఇప్పటికే తమ జట్టును ప్రకటించింది. రోహిత్ శర్మ కెప్టెన్సీలోని ఈ టీమ్‌కు శుబ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది.

**గిల్ కంటే జైస్వాల్ బెటర్**

అంతేకాదు.. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను తొలిసారిగా వన్డే జట్టులోకి తీసుకుంది. ఇక వికెట్ కీపర్ల కోటాలో కేఎల్ రాహుల్‌తో పాటు రిషభ్ పంత్‌కు కూడా బీసీసీఐ చోటిచ్చింది. ఈ నేపథ్యంలో గిల్, జైస్వాల్, పంత్ పేర్లను ప్రస్తావిస్తూ.. చాంపియన్స్ ట్రోఫీలో తుదిజట్టు కూర్పు గురించి బసిత్ అలీ తన అభిప్రాయాలు పంచుకున్నాడు. “గిల్ కంటే జైస్వాల్ బిగ్ ప్లేయర్. గిల్ ఓవర్‌రేటెడ్. ఒకవేళ అతడు పాకిస్తాన్ మీద సెంచరీ కొడితే అప్పుడు అతడిని మనం ప్రశంసించవచ్చు. అయినా సరే.. నా దృష్టిలో గిల్ కంటే.. జైస్వాల్ మెరుగైన ఆటగాడు. అతడి టెక్నిక్ బాగుంటుంది. ప్రతి విషయంలోనూ జైస్వాలే బెటర్.



**టీమిండియా భవిష్య కెప్టెన్‌గా అతడికే నా ఓటు**

ఇక టీమిండియా భవిష్య కెప్టెన్‌గా నా ఆప్షన్ రిషభ్ పంత్ . అతడికే నా ఓటు. కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్‌కు అవకాశాలు ఉండవచ్చు. అయితే, రిషభ్ పంత్ నాణ్యమైన నైపుణ్యాలున్న ఆటగాడు. అతడిని కెప్టెన్‌ను చేస్తే వ్యక్తిగత ప్రదర్శనతో పాటు.. సారథిగానూ అదరగొట్టగలడు. టీమిండియాకు అతడికి అవసరం ఉంది” అని బసిత్ అలీ పేర్కొన్నాడు.

**ఓపెనర్‌గా జైసూ, మిడిల్ ఆర్డర్‌లో పంత్**

ఇక చాంపియన్స్ ట్రోఫీలో భారత తుదిజట్టు గురించి మాట్లాడుతూ.. “ఈసారి టీమిండియా ఇద్దరు ఎడమచేతి వాటం బ్యాటర్లతో బరిలోకి దిగితే మంచిది. ఒకరు ఓపెనర్(జైస్వాల్)గా.. మరొకరు మిడిలార్డర్(పంత్)లో రావాలి. ఏదేమైనా జైస్వాల్ లేకుండా ప్లేయింగ్ ఎలెవన్ ఉండదనే అనుకుంటున్నా. అదే విధంగా.. రిషభ్ పంత్ కూడా తుదిజట్టులో ఉంటాడు. మైదానం నలుమూలలా షాట్లు బాదగల సత్తా అతడి సొంతం. కేఎల్ రాహుల్‌కు అలాంటి నైపుణ్యాలు లేవు” అని బసిత్ అలీ అభిప్రాయపడ్డాడు. కాగా టెస్టు, టీ20లో టీమిండియా తరఫున రోహిత్ శర్మకు ఓపెనింగ్ జోడీగా యశస్వి జైస్వాల్ బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే.

**అతడి వన్డే గణాంకాలు మాత్రం అంతంత మాత్రమే**

అయితే, వన్డేల్లో మాత్రం రోహిత్- గిల్ భారత జట్టు ఇన్నింగ్స్ ఆరంభిస్తున్నారు. మరి.. చాంపియన్స్ ట్రోఫీలో కెప్టెన్-వైస్ కెప్టెన్ జోడీని విడదీసి.. జైస్వాల్‌ను ఓపెనర్‌గా పంపుతారా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో బసిత్ అలీ మాత్రం గిల్‌ను కాదని.. ఇంత వరకు వన్డేల్లో అరంగేట్రం చేయని జైసూకు ఓటేయడం గమనార్హం. ఇక వన్డేల్లో గిల్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటి వరకు టీమిండియా తరఫున 47 మ్యాచ్‌లు ఆడిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. 2328 పరుగులు చేశాడు. ఇందులో ఆరు శతకాలతో పాటు ఓ డబుల్ సెంచరీ ఉండటం విశేషం. మరోవైపు.. పంత్ వన్డే గణాంకాలు మాత్రం అంతంత మాత్రమే. 31 వన్డేల్లో ఈ వికెట్ కీపర్ బ్యాటర్ 871 రన్స్ మాత్రమే చేశాడు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com